నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం | జులై 25, 2024 | www.navatelangana.com

వ్యాధులు ప్రబలితే గానీ స్పందించరా..?

నవతెలంగాణ-తాడ్వాయి

వర్షాకాలంలో గ్రామాల్లో గ్రామ పంచాయతీ అధికారులు ఫాగింగ్‌ను గ్రామాల్లో చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు కోరుతున్నారు. వర్షాకాలంలో గ్రామాల్లో గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే తప్పనిసరిగా దోమల ఫాగింగ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. దోమలు వృద్ధి చెందితే మలేరియా వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో మలేరియా, సీజనల్ వ్యాధులు కలుగకుండా దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పిట్లం ఎంపీవోగా యాదగిరి

నవతెలంగాణ-పిట్లం

మండల పంచాయతీ అధికారిగా యాదగిరి నియమితులైనట్లు ఎంపీడీవో కమలాకర్ తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరి బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన జుక్కల్ ఎంపీఓగా, నిజాంసాగర్ మండల ఇన్చార్జి ఎంపీఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బదిలీపై మండల ఎంపీఓగా వచ్చారు. గతంలో మండల ఎంపీఓగా బాధ్యతలు నిర్వర్తించిన బాన్సువాడ మండల పంచాయతీ అధికారి వెంకట సత్యనారాయణ ఇంచార్జి బాధ్యతలు నిర్వహించారు. ఆయన స్థానంలో వచ్చిన నూతన ఎంపీఓ యాదగిరి మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్యదర్శులకు అందుబాటులో ఉండి, పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బాలికలు చదువులో
ఉన్నత స్థాయికి ఎదగాలి

- డిఆర్‌డిఏ పీడీ చందర్ నాయక్

నవతెలంగాణ-బిచ్కుంద

ప్రభుత్వం విద్యార్థుల చదువుల కోసం ఉచితంగా నాణ్యమైన విద్యా, పౌష్టికాహారంతో భోజన వసతితో పాటు ఉచితంగా యూనిఫామ్స్ అందిస్తూ బాలికలు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని డిఆర్డిఏ పీడీ సీఈఓ చందర్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలోని 360 విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని స్థాయిలలో లింగ, సామాజికవర్గ అంతరాలను తగ్గించడం, సమగ్ర శిక్ష ప్రధాన లక్ష్యాలలో ఒకటని, విద్యలో బాలికల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఈ పథకం కింద 12వ తరగతి వరకు నివాస, పాఠశాల సౌకర్యాలను అందించడానికి అప్పర్ ప్రైమరీ స్థాయిలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, సెకండరీ స్థాయిలో బాలికల హాస్టళ్లు విస్తరించబడ్డాయని తెలిపారు. బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని అన్నారు. మండలంలోని 50 పాఠశాలల విద్యార్థుల కోసం 4,627 యూనిఫాంలు కుట్టినట్టు తెలిపారు. అనంతరం కస్తూర్బా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎండిఓ గోపాలకృష్ణ, ప్రత్యేక అధికారిని రాగిణి, ఏపీఎం నాగరాజు, సీసీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంజీరాను అమ్మేశారు..

- ఇసుక దోచేసిన అక్రమదారులపై కొరడా
- టీజీఎండీసీ సిబ్బంది సస్పెండ్
- 4 గుత్తేదారు సంస్థలు బ్లాక్‌లిస్ట్‌లో

నవతెలంగాణ -బాన్సువాడ(నసురుల్లాబాద్)

మంజీరా నది పరివాహక ప్రాంతంలో ఉన్న ఇసుక క్వారీల నుంచి అడ్డగోలుగా ఇసుకను అక్రమ రవాణాకు అధికారులు, సిబ్బంది సహకారంతో ఇసుక క్వారీ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా తవ్వి రవాణా చేస్తూ సొమ్ము చేసుకోవడంపై అధికారులపై సిబ్బందిపై క్వారీ నిర్వాహకులపై ప్రభుత్వం కొరడా ఝళిపించింది.

బాన్సువాడ డివిజన్ పరిధిలో ఉన్న మంజీరా నది పరీవాహక ప్రాంతంలో లక్షల టన్నుల ఇసుక అక్రమ విక్రయాలపై ప్రభుత్వం కొరడా ఝళిపించింది. అటు క్వారీ నిర్వాహకులు, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టీజీఎండీసీ) సిబ్బంది కుమ్మక్కై, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి జేబులు నింపుకొన్న ఉదంతంలో నాలుగు గుత్తేదారు సంస్థల బ్యాంకు గ్యారంటీని జప్తు చేయడంతో పాటు ఆ సంస్థలను బ్లాక్ లిస్టులో చేర్చింది. ఐదుగురు పొరుగు సేవల సిబ్బందిని విధుల నుంచి తొలగించింది. ప్రాజెక్టు ఆఫీసర్‌కు మెమో ఇచ్చినట్లు తెలిసింది. ఇసుక అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వం సుమారు రూ.12కోట్ల ఆదాయం నష్టపోయినట్లు సమాచారం.



జేసీబీతో మట్టిని నింపుతున్న దృశ్యం

కామారెడ్డి జిల్లా బిచ్కుంద, బీర్కూర్ మండలాల పరిధిలో మంజీరా పరీవాహక ప్రాంతంలోని పట్టాభూముల్లో ఇసుక తవ్వకాలకు టీజీఎండీసీ అనుమతులు ఇచ్చింది. ఇక్కడ ఇసుక క్వారీలో అక్రమాలు జరుగుతున్నాయంటూ పలు పత్రికల్లో వార్తలు రావడంతో స్పందించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు టీజీఎండీసీకి ఫిర్యాదు చేశారు. దీంతో సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్, ఎండీ సురేంద్రమోహన్ విచారణ చేయించారు. ఈ అక్రమాలపై డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్.ఎల్లయ్య తాజాగా నివేదిక సమర్పించారు. దీని ఆధారంగా ఇసుక క్వారీ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఎం.లక్ష్మణ్, సీహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్.శ్రీకాంత్‌రెడ్డి, జి.శ్రీధర్‌రెడ్డి, పి.రాంరెడ్డిని విధుల నుంచి తొలగించినట్లు టీజీఎండీసీ మంగళవారం ప్రకటించింది. గుత్తేదారులు కేఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్, ఎంఎస్‌ఆర్ ప్రాజెక్ట్స్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్, సుధాకర ఇన్ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, సాయిడాక్స్ ఇంజినీర్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో పాటు పట్టాదారులు ఫర్జానా బేగం, అబ్దుల్ కరీంల.. డిపాజిట్లు, బ్యాంకు గ్యారంటీల్ని జప్తు చేసినట్లు తెలిపింది. ఇసుక తవ్వకాలకు చేసుకున్న ఒప్పందాల్ని రద్దు చేసింది. అధికారికంగా 60 వేల క్యూబిక్ మీటర్ల మేర చూపి.. అక్రమంగా నాలుగు లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు టీజీఎండీసీకి చెందిన ఓ కీలక అధికారి తెలిపారు.

నిఘా నీడలో క్వారీ సాగితేనే ఆదాయం..

ప్రభుత్వం జీతం తీసుకుంటూ ఇసుక మాఫియాకు సలామ్ చేస్తున్నారు. అధికారులు, సిబ్బంది మద్దతు ఇవ్వడంతో జోరుగా జీరో దందా కొనసాగింది. క్వారీ నిర్వాహకులు ఇచ్చే విందులకు దాసోహం అయి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు. ఒక్కొక్క ఇసుక క్వారీ నుంచి 100 నుంచి 150 లారీలతో ఇసుక రవాణా సాగుతుంది. అధికారికంగా 10 లారీలు అయితే అక్రమంగా 150 ఇసుక లారీలు వెళ్లుతాయి. నిత్యం 20 లక్షల నుంచి 35 లక్షల వరకు ప్రభుత్వానికి నష్టం జరుగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వానికి ఆదాయం రావాలంటే ముందుగా టీజీఎండీసీని అధికంగా ఉండాలి. అక్రమ రవాణా జీరో దందా జరగకుండా ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తే ప్రభుత్వానికి రావలసిన ఆదాయం వస్తుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రికార్డులో భూమి ఉన్నా.. లెక్క చేయలే

నవతెలంగాణ-మద్నూర్

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ భూముల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంది. గ్రామాల్లో గల ఆలయాల భూములు స్వాధీనం చేసుకోవాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ భూములకు కౌలు వేలంపాట నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆలయ భూముల పట్ల పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు.

ఇటీవల మద్నూర్ మండలంలోని మేనూర్ హనుమాన్ టెంపుల్ భూమి 14 ఎకరాల 16 గంటలకు వేలంపాట వేయగా ఎనిమిది లక్షల 51 వేల రూపాయలు ఆదాయం వచ్చింది. అదేవిధంగా మండలంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ రికార్డుల్లో గల అవలగావ్ గ్రామంలో సర్వే నెంబర్ 162 విస్తీర్ణం 4 ఎకరాల 21 గుంటల భూమి ఆ గ్రామంలో గల విఠలేశ్వరస్వామి ఆలయ పేర ఉన్నట్లు తెలుస్తోంది. దేవాదాయ ధర్మాదాయ శాఖ రికార్డుల్లో భూమి ఉన్నట్లే అధికారులు లెక్క చేయనట్టే కనిపిస్తుందని ప్రజల్లో చర్చలు వినబడుతున్నాయి. విఠలేశ్వర స్వామి ఆలయ భూమికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఆ భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయి, ఆ భూమిని కౌలు ఇచ్చారా లేక ఆలయ భూమిని ఎవరైనా అక్రమంగా సాగు చేసుకుంటున్నారా.. అనే దానిపై ప్రజల్లో రకరకాల చర్చలు వ్యక్తమవుతున్నాయి. ఎక్కడైనా ఏ గ్రామంలోనైనా ఆలయ భూములు దేవాదాయ ధర్మాదాయ శాఖ స్వాధీనం చేసుకోవడానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

ఎమ్మెల్యే సహకారంతో మండలంలో గల దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా అక్రమ కబ్జాల నుంచి అధికారులు స్వాధీనం చేసుకొని ఆలయాల అభివృద్ధికి దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రత్యేకంగా కృషి చేయాలని మండల ప్రజలు సంబంధిత శాఖ అధికారులకు కోరుతున్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల
బకాయి వేతనాలను చెల్లించండి

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీ రమ మాట్లాడుతూ.. అలీసాగర్, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్‌లో పనిచేసే కార్మికులకు గత నాలుగు నెలల నుంచి వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గత రెండు సంవత్సరాలుగా లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్ కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లించకుండా మూడు, నాలుగు నెలల పాటు బకాయిలు పెడుతూ కార్మికులతో తీవ్రమైనటువంటి మానసిక వేదనకు గురిచేస్తున్నారన్నారు. కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, ఇరిగేషన్ అధికారులు వేతనాలు చెల్లింపుపై పట్టించుకోకపోవడం సరైనది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. వేతనాల గురించి కాంట్రాక్టర్‌ను అడిగితే సంవత్సరానికిపైగా తమకు బిల్లులు రాలేదని అందువలన వేతనాలు చెల్లించటం లేదని అంటున్నారని తెలిపారు. కాంట్రాక్టర్ బిల్లులకు వేతనాలకు పొంతన పెట్టటం సరైనది కాదని వారు తెలిపారు. కార్మికులకు చెల్లించాల్సిన వేతన బకాయిలు, పీఎఫ్, ఈఎస్ఐ, కాంట్రాక్టర్ జరిగిన ఒప్పందం ప్రభుత్వ కాలపరిమితి ముగిసినప్పటికీ కొత్తగా టెండర్లు పిలవకపోవడం మూలంగా కార్మికులకు వేతనాలు పెరగటం లేదని వారన్నారు. అందువల్ల వెంటనే కొత్తగా టెండర్లను పిలిచి కార్మికుల వేతనాలు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని లేనియెడల కార్మికులు సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల నాయకులు గణేష్, మైపాల్, కార్తీక్, బుచ్చన్న, సందీప్, ప్రవీణ్, అజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

బాపునగర్‌లో బోనాలు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని బాపునగర్ గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామస్తులు డప్పువాయిద్యాలతో పోచమ్మ గుడి వద్దకు వెళ్లి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రంజిత్, రాము, రాజ్‌కుమార్ స్వామి, కిషోర్, నర్సింలు, శేఖర్, వెంకటి, శివ, సంజీవ్ కుమార్, రాజశేఖర్, పోచయ్య, లింగం, సింహాద్రి, మూర్తి, గ్రామస్తులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

భవానీపేట్‌లో సినిమా షూటింగ్ సందడి


సినిమా షూటింగ్ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బోధన్

మండలంలోని భవానీపేట్ గ్రామంలో బుధవారం సినిమా షూటింగ్ సందడి నెలకొంది. మాజీ సర్పంచ్ పల్లెంపాటి కృష్ణ ప్రసాద్ ఇంట్లో సినిమా షూటింగ్ చేశారు. గ్రామంలో సినిమా షూటింగ్ జరుగుతుండడంతో చుట్టుపక్కల ప్రజలు తరలివచ్చి షూటింగ్‌ను తిలకించారు. ఈ చిత్రానికి మినార్‌పల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. హీరోగా ఆది, హీరోయిన్‌గా హానిక సినిమాలో నటిస్తున్నారు. చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా శంకర్ దేవ్ పనిచేస్తున్నట్లు నిర్మాత తెలిపారు. ఈ సినిమాలో వర్ని మండలం నెహ్రూనగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షులు నెహ్రూ నగర్ నాని బాబు ప్రధాన పాత్రలో కనిపించనున్నట్లు నిర్మాత ఆదినారాయణ తెలిపారు. చిత్రానికి ఇంకా పేరు పెట్టలేదని త్వరలోనే పేరు ప్రకటిస్తామని పేర్కొన్నారు. షూటింగ్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్‌శాఖ సహకరించారని వారికి ధన్యవాదాలు తెలిపారు. సినిమా షూటింగ్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికీ యూనిట్ తరపున నిర్మాత ఆదినారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

- అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వెంటనే పూర్తి చేయాలి
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

గ్రామాల్లో వర్షాకాలంలో ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుధ్య పనులను చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్, నీరు నిల్వ ఉండకుండా, జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా కేజీబీవీలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో సమస్యలపై, విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపిఓ తిరుపతిరెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

తెరుచుకోని పశువైద్యశాల

- పత్తాలేని డాక్టర్లు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో 11 దాటినా తాళాలు తెరుచుకోలేదు. దీంతో పశవులకు వైద్యం కోసం వచ్చిన రైతులు వైద్యశాల వద్ద వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడింది. పశువుల దవాఖాన ఎప్పుడు తేర్చుకుంటుందో ఎప్పుడు మూసిఉంటుందో తెలియడం లేదని ప్రజలు వాపోతున్నారు. అధికారులు సమయపా లన పాటించకుండా ఇష్టారాజ్యంగ వ్యవహరిస్తు న్నారని పాడి రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ పశు వైద్యశాలలో ఒక డాక్టర్, జేఈఓ, ఓఎస్ ముగ్గురు నిత్యం అందుబాటులో ఉండి రైతులు తీసుకొచ్చిన పశువులకు సకాలంలో వైద్యం చేసి ఆదుకోవాలని, కానీ ఇక్కడ మాత్రం ఎప్పుడు చూసినా దవాఖానకు తాళం వేసి ఉంటుందని రైతులు దిగులు చెందుతున్నారు. పశువులకు ఏదైనా రోగం వచ్చి ఇక్కడికి తీసుకువస్తే ఇక్కడ మాత్రం వైద్యం అందక అందని ద్రాక్షగానే మిగులుతుందని పాడి రైతులు అంటున్నారు.



ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇంటింటా ఇన్నోవేటర్ అనే కార్యక్రమంలో భాగంగా పోస్టర్‌ను ఆవిష్కరించినట్లు ఎంపీవో ప్రభాకర్‌చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో నూతన ఆవిష్కరణ, వినూత్న ఆలోచనతో పరికరాలు తయారు చేయడం, కొత్త పరికరం కనిపెట్టడం వంటి వాటిలో నైపుణ్యం గలవారు వారి వీడియోలు, ఫోటోలు ఆయా గ్రామాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులకు ఆగస్టు 3 వ తేదీలోగా అందజేయాలని ఎంపీవో తెలిపారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు


స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. ఈ ఘటన బుధవారం నగరంలో చోటుచేసుకుంది. నగర శివారులోని నవ్య భారతి గ్లోబల్ స్కూలుకు సంబంధించిన బస్సు స్కూల్ అయిపోగానే పిల్లల్ని దింపేందుకు బయలుదేరింది. ఈ క్రమంలో గంగస్థాన్ ఫేస్ రెండు వద్దకు రాగానే బురదలో బస్సు దిగింది. బస్సు ఒకవైపు వంగిపోగా డ్రైవర్ అప్రమత్తమై బస్సులో అక్కడికక్కడే ఆపివేశారు. బస్సులో ఉన్నటువంటి విద్యార్థులను సురక్షితంగా కిందకి దించి ఇతర వాహనాలలో విద్యార్థులను పంపించారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ మార్గంలో రోడ్డు సరిగా లేనందువలనే ఇలాంటి ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ప్రజలతో పాటు పాఠశాలల డ్రైవర్లు కూడా చెబుతున్నారు. వర్షాకాలంలో ఇలాంటి ఘటనలు జరగకుండా జిల్లాలోని ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బోధన్ ఇంచార్జి డీఎల్పీఓగా మధుకర్

నవతెలంగాణ-బోధన్



బోధన్ ఇంచార్జి డీఎల్పీఓగా మధుకర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. మధుకర్ ఇప్పటికే బోధన్ మండల పరిషత్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. బోధన్ డీఎల్పీఓగా పనిచేసిన సాయిబాబా మెదక్ జిల్లా నర్సాపూర్‌కు బదిలీపై వెళ్లారు. దాంతో అధికారులు ఎంపీఓ మధుకర్‌కు డీఎల్పీఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

పెచ్చులూడుతున్న ఆరోగ్య ఉప కేంద్రం భవనం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్ర భవనం శిథిలావస్థకు చేరడంతో కురుస్తున్న వర్షాలకు పెచ్చులూడి కిందపడుతోంది. గత మూడు నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పాత భవనాలు కూలిపోతున్నాయి. చిన్నపాటిగా కురుస్తున్న వర్షాలకే పురాతన భవనాలు శిథిలమవుతున్నాయి. మండల కేంద్రంలో గల ఆరోగ్య ఉప కేంద్ర కార్యకలాపాలు పాత భవనంలో నిర్వహిస్తున్నారు. భవనం శిథిలావస్థకు చేరినా సిబ్బంది అలాగే విధులు నిర్వహిస్తున్నారు. భవనం పెచ్చులూడి కింద పడిపోవడంతో విధుల నిర్వహణకు ఆటంకంగా మారింది. ఈ భవనం ఎప్పుడు కూలుతుందోనని సిబ్బంది భయంభయంగా విధులు నిర్వహిస్తున్నారు.

రైతుల పేరుపై రుణం తీసుకున్న
గాయత్రిషుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం

రైతు రుణమాఫీతో బయటపడ్డ విషయం

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పరిధిలోని గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యజమాన్యం అగ్రిమెంట్ చేయించుకున్న రైతుల పేరుపై నిజామాబాద్ యూనియన్ బ్యాంకులో, ఇతర బ్యాంకుల్లో సుమారు కోటి రూపాయలకు పైగా రుణం తీసుకున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్షలోపు రుణమాఫీ ప్రకటించడంతో వివిధ బ్యాంకుల నుండి రైతులకు తీసుకున్న రుణం మాఫీ అయినట్లుగా మెసేజ్లు రావడంతో గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ నుండి చెరుకు సాగు కోసం విత్తనంతో పాటు రసాయన ఎరువులను తీసుకోవడం కోసం వారితో చేసుకున్న అగ్రిమెంటు రైతులకు శాపంగా మారింది. అగ్రిమెంట్ కాగితాలను గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యజమాన్యం వివిధ బ్యాంకుల్లో పెట్టి రైతుల పేరుపై రుణాలు తీసుకున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. సుమారు 200కు పైగా రైతుల పేరుపై రుణాలు తీసుకున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై రైతులు రామారెడ్డి మండల తాజా మాజీ ఎంపీపీ మాజీ సింగిల్ విండో చైర్మన్ నారెడ్డి దశరథ్ రెడ్డి, మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పడగల రాజేశ్వరరావును సంప్రదించగా.. వారు గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ వద్దకు మాట్లాడేందుకు వెళ్లగా వారు సమయం ఇవ్వలేదు. రైతులకు ఎలాంటి మోసం జరిగినా తాముురుకోబోమని పేర్కొన్నట్లు సమాచారం.

స్పందించిన గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాలరావు, డీజీఎం మురళి..

రైతులకు ఒక్క శాతం కూడా నష్టం జరగకుండా చూస్తామని వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాలరావు తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాయత్రి షుగర్స్ యాజమాన్యం 2003 సంవత్సరం నుంచి చెరుకు నాటిన రైతులకు అందిస్తున్న రుణాలను క్రమం తప్పకుండా యాజమాన్యం పూచీకత్తుపై చెల్లించనున్నట్టు తెలిపారు. ఎరువులు విత్తనం, పురుగుమందులు కోసం ఫ్యాక్టరీ నుంచి రైతుకు అప్పుగా అందజేయడం జరుగుతుందన్నారు. దీనికి నిజామాబాద్ యూనియన్ బ్యాంకు అప్పట్లో ఒప్పందం చేసుకుందని తెలిపారు. ప్రస్తుతం షుగర్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో 2600 మందికి సుమారు 19కోట్ల వరకు రుణాలు అందాయి. గత ప్రభుత్వాలు రుణమాఫీ సందర్భంగా బ్యాంకుల నుండి వివరాలు కోరడంతో నిజామాబాద్ యూనియన్ బ్యాంక్ నుండి గాయత్రీ షుగర్స్‌కి కమర్షియల్ కార్పొరేషన్ రుణాల పేరుతో తీసుకున్నందున ఆ రుణమాఫీ వర్తించదని అప్పటి ప్రభుత్వం రుణ మాఫీ చేయలేదన్నారు. ప్రస్తుతం బ్యాంకుల నుంచి వివరణ కోరకుండా ఈకేవైసీ ఆధార్ సీడింగ్ ద్వారా ప్రభుత్వమే పూర్తి రైతు సమాచారం సేకరించడంతో ఫ్యాక్టరీ ద్వారా పొందిన రుణాలు కూడా మాఫీ కింద రావడం జరిగిందన్నారు. ఇప్పటివరకు రైతులకు ఎంత రుణమాఫీ జరిగిన రూపాయి నష్టపోకుండా రైతుకే చెల్లిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం మురళి, మాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

నగరంలో మున్సిపల్ కమిషనర్ పర్యటన



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరంద్ బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి తనిఖీలను నిర్వహించారు. అందులో భాగంగా మొదట అర్సపల్లి ప్రాంతంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి వసతి కల్పిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులను కూడా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత అర్సపల్లి అంగన్వాడి కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ తనిఖీ చేశారు. అలాగే వాటిని అమలు పరుస్తున్నారా.. లేదా.. అనేది కూడా విచారించారు. అనంతరం నగరంలోని 5వ జోన్ పరిధిలో ఆరవ పోలీస్ స్టేషన్ సారంగాపూర్ వద్ద వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మకరంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత



ఎల్ఓసీని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని చేంగల్ గ్రామానికి చెందిన పి సాయన్న అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్లో చేరారు. ఆయనకు డాక్టర్లు ఆపరేషన్ అవసరమని చెప్పడంతో వైద్య సహాయం కోసం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌ను సంప్రదించారు. ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 80వేల రూపాయల ఎల్ఓసిని బుధవారం అందించారు. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ గారికి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

ఆర్మూర్ మున్సిపల్‌కు 11 మంది ఉద్యోగులు రాక



కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధికారులు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ కార్యాలయానికి బదిలీపై 11 మంది ఉద్యోగులు బుధవారం వచ్చారు. ఈ సందర్భంగా బదిలీపై వచ్చిన మున్సిపల్ సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ గజానంద్, ఆర్వో ఉమాదేవి, ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లు, ఏడుగురు బిల్ కలెక్టర్లు మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో కమిషనర్ రాజును మర్యాద పూర్వకంగా పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ బదిలీపై వచ్చిన నూతన అధికారులతో మాట్లాడారు. బదిలీపై వచ్చిన ఉద్యోగులందరూ మీమీ విధుల్లో ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా పనులు చేయాలన్నారు. నూతన ఉద్యోగుల పనులతో మున్సిపల్ కు మంచి గుర్తింపు రావాలని కమిషనర్ వారికి సూచించారు.

26న పిల్లలకు గుండె వ్యాధుల వైద్య శిబిరం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అపోలో హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు గుండె వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరం 26 జులై 2024 శుక్రవారం జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ కేంద్రం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం) రూమ్ నం: 435, 4వ అంతస్థు, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో ఉంటాయని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ప్రతిమ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా శస్త్ర చికిత్స చేస్తారని తెలిపారు. దీనికోసం కొత్త రేషన్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు, పిల్లలది వారి తల్లి తండ్రులది, పిల్లల జనన ధ్రువీకరణ పత్రం (బర్త్ సర్టిఫికెట్), ఆదాయ ధ్రువీకరణ పత్రం (ఇన్కమ్ సర్టిఫికెట్) పిల్లలది, వారి తల్లి తండ్రులది, మునుపటి ఆరోగ్య రికార్డులు తీసుకొని రావాలని తెలిపారు.

బదిలీ అయిన, పదోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయులకు సన్మానం



మిర్దాపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని మిర్దాపల్లి ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీ అయిన పదోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయులకు సన్మానం చేసినట్టు ప్రధానోపాధ్యాయులు కుంట శ్రీనివాస్ రెడ్డి బుధవారం తెలిపారు. జి.రాజేష్, శంకర్, మమత, శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అంక్సాపూర్ ఉన్నత పాఠశాలలో..

జడ్‌పిహెచ్‌ఎస్ అంక్సాపూర్ పాఠశాల యందు ఉపాధ్యాయులను స్థానిక పీహెచ్ఎం ఆర్. మల్లేశ్వరి అధ్యక్షతన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పాఠశాల నుంచి ట్రాన్స్ఫర్ పై వెళ్లిన రాణి, సమంజస, రాజ్ కుమార్, ప్రమోషన్‌పై వెళ్లిన సునీత, ఏ.గంగాధర్ పీడిని మెమోంటోలు, శాలువాలతో సత్కరించారు. ఈ పాఠశాలకు నూతనంగా వచ్చిన శ్రీదేవి దామోదర్ గౌడ్, సదాశివ్, దేవరాజ్, వినోద్, శ్రీలత, దేవ సుకన్య, యమున టీచర్లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు ఆర్. మల్లేశ్వరి మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో ఎంతో సేవ చేసి వేరే పాఠశాలకు బదిలీపై వెళ్లిన ప్రమోషన్ వచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు.

పసుపుబోర్డు ఏర్పాటుకు నిధులు తేలేని

ఎంపీ క్షమాపణ చెప్పాలి: సిపిఐ(ఎం)



మాట్లాడుతున్న సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్

పసుపు బోర్డు ఏర్పాటుకు నిధులు తేలేని పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం నిజామాబాద్ నగరంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల క్రితం జిల్లా ప్రజలకు పసుపు బోర్డును ఏర్పాటు చేయిస్తానని బాండ్ పేపర్ రాసి ఇచ్చి, నాలుగు సంవత్సరాల పాటు పసుపు బోర్డు అవసరం లేదని బుకాయిస్తూ, ఎన్నికల ముందు జిల్లా ప్రజలకు పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, పెట్టిన బడ్జెట్ సందర్భంగా జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయటానికి ఒక్క పైసా కేటాయించకుండా నిర్లక్ష్యం వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిజామాబాద్ టూ ఆదిలాబాద్ రైల్వేలైన్, బోధన్ టు బీదర్ రైల్వేలైన్ ఏర్పాటు కోసం రూపాయిని కేటాయించలేదని, మూసివేసిన చెక్కర పరిశ్రమలను తెరిపించడంలో బడ్జెట్లో ప్రతిపాదనలు లేవని అన్నారు. జిల్లా ప్రజలు ఎంతో నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ నోరు మెదపకపోవడం జిల్లా ప్రజలను మోసం చేయడమే అవుతుందని, జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పి ఆయన తన పొరపాటును అంగీకరించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు కటారి రాములు, నాయక్ వాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ హామీలను అమలు చేయాలి

- ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల కేంద్రంలోగల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి సంగెం కిష్టయ్య, సీనియర్ నాయకులు నర్సయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించిన హలో మాదిగ- చలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు డల్లా సురేష్ మాదిగ పాల్గొని హలో మాదిగ- చలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డల్లా సురేష్ మాదిగ, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి గంధమాల నాగ భూషణ్ మాట్లాడుతూ.. ఆగస్టు 10, 11న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిఎన్ రమేష్ మాదిగ నాయకత్వంలో హలో మాదిగ చలో ఢిల్లీ మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాటపై నిలబడాలని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టి నరేంద్ర మోడీ మాటను నిలుపుకోవాల న్నారు. ఇప్పటికే 2014 నుండి నేటి వరకు బిజెపి ఎన్నో బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించిందని, కానీ ఎలాంటి అభ్యంతరం లేని అన్ని రాజకీయ పార్టీల మద్దతు సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టడంలో కేంద్ర ప్రభుత్వం మాదిగల పట్ల ఉన్న వివక్షతకు నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆగస్టు 10, 11 తేదీల్లోపు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్ జిల్లా మాదిగల పక్షాన పార్లమెంట్లో మాట్లాడాలని ఈ సందర్భంగా గుర్తుచేస్తూ ఉషామేహ్రా కమిషన్ వేసి మాదిగలకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఆశలు సజీవంగా ఉంచిన కాంగ్రెస్ పార్టీ కూడా ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని జిల్లా తరఫున విజ్ఞప్తి చేశారు. హలో మాదిగ చలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మార్పీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపేట నర్సయ్య మాదిగ, ఎంఎస్ఎఫ్ మాదిగ జిల్లా అధ్యక్షులు మల్లాని శివ మాదిగ, డిచ్‌పల్లి మండల అధ్యక్షులు లింగం మాదిగ, సీనియర్ నాయకులు గంగారాం మాదిగ, మోపాల్ మండల నాయకులు యాదగిరి మాదిగ, మల్లేష్ మాదిగ, నాయకులు దాసు మిట్టపల్లి సాయన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన్న స్థితిలో రోడ్డు



రోడ్డుపై నిలిచిన నీరు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ఎంజే హాస్పటల్ వైపు వెళ్లే రోడ్డు మార్గంలో పలుచోట్ల రోడ్లపై వర్షపు నీరు నిలిచింది. దీంతో ఇటువైపుగా రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. పట్టణంలో బుధవారం ఉదయం నుండి చిరుజల్లులు కురుస్తున్నాయి. మరోవైపు ఇకనైనా సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాలని పాడిపంటలు బాగా పండాలని రైతన్నలు కోరుకుంటున్నారు.

కేజీబీవీల్లో కనీస వేతనాలు అమలు చేయాలి

- ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్, వర్కర్ల వేతనాల పెంపు, ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయు) ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్లకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ముఖ్యంగా కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కేజీబీవీల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలన్నారు. రిటర్మెంట్ వయసును 65 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. వంట పాత్రలు ఇతర సామాగ్రిని సరిపడా కొత్తవి అందించాలన్నారు. డ్యూటీచార్ట్ అమలు చేసి, పనిభారం తగ్గించాలన్నారు. కంప్యూటర్ ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్లకు ఫుల్ టైం వేతనాలు ఇవ్వాలన్నారు. ఏఎన్ఎంలకు నైట్ డ్యూటీలు తగ్గించాలన్నారు. నాన్ టీచింగ్ సిబ్బందికి బదిలీలు చేపట్టాలన్నారు. గత, ప్రస్తుత ముఖ్యమంత్రులు ఇచ్చిన హామీ మేరకు నాన్ టీచింగ్, వర్కర్లను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. నెల రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే ఛలో హైదరాబాద్ నిర్వహిస్తామన్నారు. కలెక్టర్ స్పందిస్తూ జిల్లా స్థాయిలో పరిష్కరించే సమస్యలను పరిష్కరిస్తామని, వేతనాల సమస్య ఎస్పీడీ గారితో మాట్లాడతామని హామీనిచ్చారు. కార్యక్రమంలో కేజీబీవీ మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ సిబ్బంది ఈశ్వరి, హేమలత, సుమలత, స్వరూప, మోతి, ఉమ, సుచేంద్ర, స్వర్ణలత, విజయలక్ష్మి, అనురాధ, జ్యోతి, మహేశ్వరి, గీత, సంధ్యా పద్మ, సువర్ణ, రజియా, సాయమ్మ, గోదావరి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో భవిష్యత్తు



మాట్లాడుతున్న కంపెనీ ప్రతినిధులు

- రైతులకు అవగాహన

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం లో భాగంగా మండలంలోని మునిపల్లి గ్రామం, ఆర్మూర్ మండలంలో గాజుల చిన్నరెడ్డి ఆరు ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమానికి ఉద్యానవన అధికారి సుమన్, ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా ఇంచార్జి రోహిత్, ఆర్మూర్ మండల ఆయిల్ పామ్ క్లస్టర్ ఆఫీసర్ రాకేష్, నెటఫిమ్ కంపెనీ సిబం ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కల్పించారు. పామ్ ఆయిల్‌కు ఉన్న డిమాండ్ గురించి వివరించారు. ప్రపంచంలో అత్యధిక దిగుబడిని ఇచ్చే నూనె గింజల పంటలో ఆయిల్ పామ్ పంట ఒకటని, భారత దేశం ముడి చమురు పెట్రోల్,డీజిల్ తర్వాత ఎక్కువగా పామ్ ఆయిల్‌ని దిగుమతి చేసుకుంటుందని తెలిపారు. వంట నూనెలో దీని వాటా 70శాతం వరకు ఉంటుందన్నారు. ఇంత డిమాండ్ ఉన్నందున రైతులకు తోడ్పాటుగా మొక్కలు, డ్రిప్ మీద సబ్సిడీ ఇస్తుందన్నారు. దీనికి తోడుగా రైతులకు ఎరువులు, అంతర పంటకి పెట్టుబడి సాయం కింద ఒక ఎకరానికి 4200 రూపాయిలు మొదటి 4 సవంత్సరాలు ఇవ్వడం జరుగతుందని తెలిపారు. ప్రేనిక్యూ కంపెనీ జిల్లా ఇంచార్జి మాట్లాడుతు ఆయిల్ పామ్ మార్కెటింగ్ గురించి వివరించారు. భారతీయ వంట నూనెల మిషన్ -ఆయిల్ పామ్‌ని ఉద్యానవన శాఖ ద్వారా నిర్వహించ బడుతుంది. నిజామాబాద్ జిల్లాలో 2022 నుండి ప్రారంభంకాగా 1897మంది రైతులు, 4,637 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు సాగులో ఉన్నాయని తెలిపారు. ఉద్యన శాఖ తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలను ఆయిల్ పామ్ జోన్‌గా గుర్తించారని, దీంట్లో నిజామాబాద్ జిల్లా (%ౖతీవబఅఐనబవ క్మీఅఎఖు ౖాతీఅజ్షవ ౡఅఎత్వఎ%) కంపెనీ కీ గవర్నమెంట్ వారు కేటాయించారు.వారు రైతులకి అందుబాటులో ఉండేలా చేపూర్ గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసామని ఉద్యానవన శాఖ అధికారి సుమన్ తెలిపారు.

రైతులకు అందుబాటులో 10-20 కిలోమీటర్ దూరంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల దగ్గర నుండి కంపెనీ వారు నేరుగా కొని డబ్బులు అకౌంట్‌లో చెలిస్తారని తెలిపారు. మొదటి మూడు సవంత్సరాలు అంతర పంటలుగా పసుపు, సోయా, మొక్క జొన్న, జొన్న, కూరగాయలు, వేరుశనగ, మినుములు, అరటి బొప్పాయి, జమ్మ పత్తి సాగు చేసుకొని లాభం పొందవచ్చునని అన్నారు. ఆయిల్ పామ్ 4 వ సవంత్సరం నుండి కోకో చాక్లెట్ పంట సాగు చేసుకోవచ్చని, ఆయిల్ పామ్ తోటలో 4వ సవంత్సరం నుండి ఎకరానికి 175-200 మొక్కలు పెట్టుకొని మంచి ఆదాయని పొందవచ్చుని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్, సిరిసిల్ల, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి)లో కలెక్షన్ కేంద్రాల ద్వారా గెలలను కొనుగోలు చేయాలని అన్నారు. 2020 లో ఉద్యన శాఖ వారు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలను పైలట్‌గా ఆయిల్ పామ్ తోటలని నాటించడం జరిగిందని తెలిపారు. వాటి గెలలను ప్రేనిక్యూ కంపెనీ వారు కలెక్షన్ సెంటర్ ద్వారా రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన ధర 14,229 టన్నుకు చెలించాల్సి ఉంటుందని అన్నారు. 2024-25 గాను రైతులు సమీపంలోని ఉద్యాన అధికారి గాని లేదా కంపెనీ క్లస్టర్ ఆఫీసర్‌ని సంప్రదించాలని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది

- భవిష్యత్తులో కేటీఆర్ గొప్ప నాయకుడు అవుతాడు
- ఆర్టీసీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- మానవతా సదలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

డిచ్‌పల్లి : ఎన్నికల సమయంలో అడ్డమైన వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు భవిష్యత్తులో గొప్ప నాయకుడు అవుతాడని మాజీ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మానవతా సదన్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ అభి----వృద్ధిలో కీలకపాత్ర పోషించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఐటీ రంగాన్ని తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిన ఘనత కేటీఆర్‌కు దక్కిందన్నారు. ఆరు గ్యారంటీలు ఇప్పటివరకు ఎక్కడ అమలు కాలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ఎండకట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. చిన్న వయస్సులోనే ఐటీ పంచాయత్ రాజ్ శాఖలను సమర్ధవంతంగా పరిపాలించిన నాయకుడు కేటీఆర్ అన్నారు. డిచ్ పల్లి మండల కేంద్రంలో మానవతా సదన్ను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేక చొరవ, కృషి ఉందన్నారు. మానవత సదన్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి పిల్లలందరికీ సొంత అమ్మలా ఉన్న అప్పటి కలెక్టర్ యోగితరాణ కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఇప్పటికీ జిల్లాకు వచ్చిన సందర్భంలో మానవతా సదన్‌ను సందర్శించి పిల్లల యోగక్షేమాలు తెలుసుకుంటున్న యోగితరాణ ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, టిఆర్ఎస్ నాయకులు శక్కరి కొండ కృష్ణ, లక్ష్మీ నర్సయ్య, హనుమంత్ రెడ్డి, కుంచాల రాజు, పుప్పాల గీత,నీరడి పద్మారావు, షేక్ నయీమ్, రవి, ఇందల్ వాయి మండల అధ్యక్షులు గంగాదాస్, పాశం కుమార్, అరటి రఘు, నామాల గంగాధర్, కమల నరేష్, మురళి, మధుకర్ రావు తదితరున్నారు.



డిచ్‌పల్లి :విద్యార్థులకు పండ్లను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిగాల

కంఠేశ్వర్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా మాజీ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా హైదారాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు బుధవారం తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో బోనాల పండగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

బాల్కొండ : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో బాల్కొండ పట్టణ అధ్యక్షులు సాగర్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. లింగా గౌడ్, ఎం ఏ. షాహీద్, షేక్ వాహబ్, మానేటి నాగభూషణం, రాంరాజ్ గౌడ్, ఫయాజ్ అలీ, ప్రసాద్ గౌడ్, ఇఫ్తాకారోద్దీన్, చిన్న బాలరాజేశ్వర్, మజారోద్దీన్, న్యావనంది సాయన్న, ఎంబరి శరత్ కుమార్, ఏనుగందుల శ్రీనివాస్, తోట వంశీ, ధర్మాయి రాజేందర్, జువ్వన్న, ప్రకాష్, ప్రసాద్, మామిడి నర్సయ్య, గోపీ, రాకేష్, కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



ఆర్మూర్ :మొక్కను నాటుతున్న పలువురు

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం స్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, బీఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు అహ్మద్ హుస్సేన్, రైతు విభాగం మండల అధ్యక్షులు బద్దం రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆర్మూర్ : పట్టణ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్ ఆధ్వర్యంలో బుధవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని వివిధ మొక్కలను నాటారు. ,కేక్ కట్ చేసి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూల సుధాకర్, జనపల్లి రంజిత్ మీర శ్రావణ్, లతీఫ్, యువజన కమిటీ మండల అధ్యక్షులు అగ్గు క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం, మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ జక్కని మధుసూదన్, ఏర్గట్ల, తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్ చైర్మన్లు బర్మ చిన్న నర్సయ్య,పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
గురువారం | జూలై 25, 2024 | www.navatelangana.com

పంచాయతీ కార్యదర్శికి సన్మానం


కార్యదర్శిని సన్మానిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-సదాశివనగర్
మండలంలోని లింగంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వరూపకు మాజీ సర్పంచ్ గుండెల్లి సాయిలు ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. 3 సంవత్సరాలు కార్యదర్శిగా విధులు నిర్వహించి బదిలీపై వెళు తున్న సందర్భంగా ఆమెను పంచాయతీ కార్యాలయంలో శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కారోబార్ రాజు, గ్రామస్తులు సుధాకర్ రావ్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి


దంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-దోమకొండ
మండలంలోని ముత్యంపేట్ గ్రామంలోని డంపింగ్‌యార్డ్, ప్రకృతివనాన్ని ఎంపీవో ప్రవీణ్ కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని తడి పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించి సేంద్రీయ ఎరువులు తయారు చేయాలని అన్నారు. గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు నిధులు కేటాయించాలి

- ఆర్డీఓకు వినతి

నవతెలంగాణ-బోధన్
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లోపభూయిష్టంగా ఉందని, నిరుపేదల సంక్షేమం కోసం కాకుండా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉందని కావున బడ్జెన్‌ను సవరించి తెలంగాణకు నిధులు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏశాల గంగాధర్ డిమాండ్ చేశారు. బుధవారం బోధన్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్లో ఉన్న పేద ప్రజలు మధ్యతరగతి ప్రజల కోసం కాకుండా పెట్టుబడిదారులు, వ్యాపారులకు పూర్తిస్థాయిలో కేటాయించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఇతర రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించడంలో పూర్తి విఫలం చెందారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, బీహార్ రాష్ట్రానికి ఎక్కువ నిధుల కేటాయిస్తూ తన రాజకీయ నీతిని మోడీ చెప్పకనే చెప్పినట్టు విమర్శించారు. దేశంలో గ్రామీణ ఉపాధి హామీ కొరకు సుమారుగా రెండు లక్షల నుంచి 40 వేల కోట్లు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరితే కేంద్ర ప్రభుత్వం మాత్రం 86 లక్షలు మాత్రమే కేటాయించారని అన్నారు. అలాగే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 ఇవ్వాలని, సంవత్సరానికి 200 పనిదినాలు కల్పించాలని, గ్రామీణ ప్రాంతంతో పాటు పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీని విస్తరించాలని డిమాండ్ చేశారు. ఆహార పదార్థాల ధరలు నియంత్రించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు శశికళ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు, కార్యకర్తలు గైని రాములు, షేక్ నజీర్, బోర్ర సాయిలు, పల్లికొండ చింటు, సాయినాథ్, నేహల్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు


ఎల్లారెడ్డి : కేక్ కట్ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-విలేకరులబృందం
ఎల్లారెడ్డి : తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి ప్రాంగణంలో కేక్‌ను కోసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలలో ఇతర రాష్ట్రాలకంటే ఎంతో అభివృద్ధి చెందిందని దానికి అప్పటి రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. ప్రస్తుతం ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టి ఎప్పుడు ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తుందని, ఇప్పటివరకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అల్లం శ్రీనివాస్, పోచయ్య, కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల మాజీ అధ్యక్షుడు నాగం సురేందర్, బర్కత్ ఖాన్, బబ్బ్యా సొసైటీ సభ్యులు దేవదాస్, నాగరాజు, భూపాల్, మాజీ సర్పంచ్ సత్యం, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : మండలంలోని మేనూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వై.గోవింద్ ఇంట్లో బుధవారం కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ వేడుకల్లో మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిచ్కుంద : మండలంలోని హరీష్ షిండే యువసేన సభ్యుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు భోజనం ప్లేట్లు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువసేన సభ్యులు సీనియర్ నాయకులు డాక్టర్ రాజు, మాజీ సర్పంచ్ హన్మండ్లు, గణేష్ గొండా, సాయిలు, కర్మవీర్, విద్యార్థులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు..
జుక్కల్ : మండలంలోని జుక్కల్ చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించామని నాయకుడు నీలుపటేల్ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే మాట్లాడుతూ.. ఐటీరంగంలో ప్రపంచంలోని ప్రధాన కంపెనీలతో మాట్లాడి హైదరాబాద్‌ను దేశంలో ఐటీరంగంలో మొదటి స్థానంలో నిలిపడం వలన తెలంగాణ రాష్ట్రం గురించి దేశం చర్చించుకునే స్థాయికి తెచ్చారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


జుక్కల్ : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

13వ వార్డును పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్


వార్డును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి
కామారెడ్డి పట్టణంలోని టేక్రియాల్ 13వ వార్డును మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెచ్చు లూడిపోయి ప్రమాదకరంగా ఉన్న ఇళ్లను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. రోడ్ల గుంతలను, మురికి కాలువలను, ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని తెలిపారు. మంచినీటి సౌకర్యం ఉండేటట్టు చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డ్ కౌన్సిలర్లు శంకర్ రావు, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ, నాయకులు అంజద్, సాయిబాబా, పంబరి శీను, రవి పటేల్, పండు శ్రీకాంత్, ఒడెం సందీప్, చిట్టిబాబు, సుంకరి శ్రీనివాస్, బొట్టు కుర్మా మహిపాల్, రాజేష్, కుర్మ మనోహర్, కొనింటి స్వామి మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు బదిలీ

- ఎంపీడీవో కమలాకర్

నవతెలంగాణ-పిట్లం/బోధన్
మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు బదిలీ అయినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కమలాకర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బుర్నాపూర్ పంచాయతీ కార్యదర్శి రమ్య నిజాంసాగర్ మండలంలోని మంగళూరుకు బదిలీ కావడంతో ఆమె స్థానంలో నూతనంగా నసురుల్లాబాద్ మండలంలోని హాజీపూర్ కార్యదర్శి రజిత బదిలీపై వచ్చారని తెలిపారు. గోద్మేగావ్ కార్యదర్శి శ్రీలత నసురుల్లాబాద్ మండలంలోని అంకోల్ క్యాంప్‌కు బదిలీ కావడంతో ఆమె స్థానంలో శేఖర్ విధులలో చేరారని తెలిపారు. రాంపూర్ (కలాన్) కార్యదర్శి ప్రవీణ్ కుమార్ బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో భాస్కర్ విధుల్లో చేరారని, మార్దండ పంచాయతీ సెక్రెటరీ భీమ్రావు నిజాంసాగర్ మండలంలోని బంజాపల్లికి బదిలీ కాగా ఆయన స్థానానికి గాను రాములు నియమితులయ్యారని, గౌరారం కార్యదర్శి భారతి నిజాంసాగర్ మండలంలోని మల్లూరు తాండకు బదిలీ కాగా ఆమె స్థానమునకు లక్ష్మణ్ నియమితులైనట్లు తెలిపారు. బ్రాహ్మణపల్లి కార్యదర్శి సౌజన్య పెద్దకొడప్‌గల్ మండలంలోని అల్లాపూర్ గ్రామానికి బదిలీకాగా ఆమెస్థానంలో సునీత బదిలీపై వచ్చారని తెలిపారు. కాగా మద్దెల చెరువు కార్యదర్శి రమేష్, కోమటి చెరువు తాండా కార్యదర్శి శ్రీనివాస్, తిమ్మానగర్ పంచాయతీ కార్యదర్శి రుక్మిణి జిల్లా పంచాయతీ కార్యాలయ విభాగానికి గాను రిజర్వుడు చేయగా వారి స్థానంలో రవి, బాల్‌రాజ్, సాయిబాబాలు నియమితులైనట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోధన్ మండల పంచాయతీ కార్యదర్శుల బదిలీ..
బోధన్ : బోధన్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు బదిలీపై ఇతర గ్రామాలకు వెళ్లినట్లు బోధన్ ఇంచార్జ్ డిఎల్పిఓ, మండల పరిషత్ అధికారి మధుకర్ తెలిపారు. పెంటాకలాన్ గ్రామపంచాయతీ కార్యదర్శి రేఖ మినార్‌పల్లి జీ.పి కార్యదర్శిగా, నాగన్‌పల్లి పంచాయతీ కార్యదర్శి రాధారాణి భవానీపేట్ జీ.పీ కార్యదర్శిగా, పెంటాఖుర్దు క్యాంప్ పంచాయతీ కార్యదర్శి సద్గుణ భర్దీపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా, బర్దిపూర్ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కోప్పర్గా పంచాయతీ కార్యదర్శిగా, కోప్పర్గ పంచాయతీ కార్యదర్శి రాజేష్ చిన్నమావంది పంచాయతీ కార్యదర్శిగా, అలాగే చిన్నమావంది పంచాయతీ కార్యదర్శి సుధాకర్ బిక్నెల్లి పంచాయతీ కార్యదర్శిగా, బిక్నెల్లి పంచాయతీ కార్యదర్శి రవి కొప్పర్తి క్యాంప్ జీ.పి కార్యదర్శిగా, కొప్పర్తిక్యాంప్ పంచాయతీ కార్యదర్శి రాకేష్ ఏర్గట్ల మండలం తాడపాకల గ్రామపంచాయతీ కార్యదర్శిగా బదిలీపై వెళ్లినట్లు ఆయన తెలిపారు. అలాగే హంగర్గ జీపీ కార్యదర్శి అజారుద్దీన్ నాగన్‌పల్లి జీపి కార్యదర్శిగా, సిద్దాపూర్ జీపీ కార్యదర్శి విశ్వనాథ్ పెంటాకలాన్ కార్యదర్శిగా, రాంపూర్ జీపి కార్యదర్శి నాగార్జున ఫతేపూర్ జీపి కార్యదర్శిగా, ఫతేపూర్ జీపి కార్యదర్శి ఆరిఫ్ రాంపూర్ జీపి కార్యదర్శిగా బదిలీపై వెళ్లారు. ఖాజాపూర్ జీపి కార్యదర్శి మహేందర్ భూలక్ష్మి క్యాంప్ జీపి కార్యదర్శిగా, భవన్‌పేట్ జీపి కార్యదర్శి మనీషా పెంటాఖుర్దు క్యాంప్ జీపి కార్యదర్శిగా, మినార్‌పల్లి జీ.పి కార్యదర్శి ప్రణవ్ సిద్దాపూర్ జీపి కార్యదర్శిగా, సాలంపాడ్ క్యాంప్ జీపి కార్యదర్శి శైలజ ఖాజాపూర్ జీపి కార్యదర్శిగా, సాలూర క్యాంపు అఫందిఫారం నుంచి మిరాజ్ ఉద్దీన్ జీపి కార్యదర్శిగా బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు.

రెండోరోజు కొనసాగిన వైద్య శిబిరం

- పలువురి రక్త నమూనాల సేకరణ
- వైద్యాధికారి హిమబిందు

నవతెలంగాణ-లింగంపేట్
లింగంపేట మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో రెండో రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించినట్టు మండల వైద్యాధికారి హిమబిందు తెలిపారు. గ్రామంలో గత వారం రోజులుగా ప్రజలు జ్వరాల బారిన పడడంతో జిల్లా అధికారుల ఆదేశానుసారం పలువురు రోగులు రక్త నమూనాలను సేకరించ డానికి స్థానిక గ్రామ సచివాలయంలో ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామ న్నారు. ఇందులో భాగంగానే బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 41 మంది నుంచి రక్త నమూనాలు సేకరించినట్టు తెలిపారు. విషజ్వరాలు రోగాల బారిన పడినవారు స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తనమూనా పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. శనివారం వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పారిశుధ్యం లోపించకుండా జాగ్రత్తలు చేపట్టాలి

- ఎంపీడీవో నరేష్

నవతెలంగాణ-లింగంపేట్
ప్రతి ఒక్కరూ వనమహోత్సవంలో మొక్కలు నాటించాలని ఎంపీడీవో నరేష్ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు వనమోత్సవ కార్యక్రమం గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో వనమోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయాలని, ప్రతి ఒక్కరి చేత మొక్కలు నాటించాలన్నారు. నాటిన మొక్కల బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో వనమహోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని అన్నారు. రోడ్డుకిరువైపులా ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని మురికి కాల్వలో చెత్తచెదారం తొలగించాలన్నారు. దోమలమందు పిచికారీ చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో ఎంపిఓ మలహరి, ఏపీవో అన్నపూర్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

బోధన్ డిపోలో ప్రమాదరహిత వారోత్సవాలు

నవతెలంగాణ-బోధన్
బోధన్ ఆర్టీసీ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలు చేయని ఆర్టీసీ డ్రైవర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని సూచించారు. అనంతరం ఉత్తమ డ్రైవర్లను నగదు ప్రోత్సాహక బహుమతులతో సన్మానించారు. ఆర్టీసీ అందిస్తున్న సేవలను కొనియాడారు. అత్యంత సురక్షిత, సుశిక్షితులైన డ్రైవర్‌లతో నడుపబడే ప్రజా రవాణా ఆర్టీసిని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ ప్రమాద రైతు వారోత్సవాలు 24 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంవిఐ శ్రీనివాస్, డిపో మేనేజర్ శ్రీనివాస్, సూపర్‌వైజర్‌లు, ఉద్యోగులు, పాల్గొన్నారు.


వారోత్సవాల్లో పాల్గొన్న అధికారులు

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

- రూ.1,12,800 నగదు, రెండుకార్లు, 4బైక్‌లు 10మొబైల్‌లు స్వాధీనం
- పేకాటాడుతున్న 9 మందిపై కేసు నమోదు

నవతెలంగాణ-కామారెడ్డి
కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి లింగాపూర్ గ్రామంలోని ఓ ఫామ్‌హౌస్‌లో డబ్బులు పందెంగా పెట్టి పేకాటాడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ తిరుపతయ్య తన సిబ్బందితో కలిసి రైడ్ చేయగా 9మంది వ్యక్తులను పట్టుకున్నారు. పట్టుబడిన వారి వద్ద నుంచి రూ.1,12,800, రెండుకార్లు, 4 బైక్‌లు, 10 మొబైల్‌లు స్వాధీనం చేసుకున్నట్టు తిరుపతయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా యువత ఇలాంటి ఆన్‌లైన్ జూదం, క్రికెట్ బెట్టింగ్‌లు ఆడుతూ అత్యాశకు పోయి జీవితాలు పాడుచేసుకోవద్దని సూచించారు.

తల్లిపై కొడుకు దాడి.. కేసు నమోదు

నవతెలంగాణ ఎల్లారెడ్డి
తల్లిపై కొడుకు దాడి చేసిన ఘటనలో కేసు నమోదు చేసినట్లు బుధవారం ఎల్లారెడ్డి ఎస్ఐ మహేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డి మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల భగీరథకు ఇద్దరు కొడుకులు సంతానం. ఆమె పెద్ద కొడుకు అయిన జైపాల్ గత కొన్ని రోజుల నుంచి అతిగా మద్యానికి బానిసై ప్రతిరోజు మద్యం తాగుతూ ఎలాంటి పని చేయకుండా ఇంట్లో గొడవపడుతూ జులాయిగా తిరుగుతున్నాడని, బుధవారం నాడు జైపాల్ తండ్రి అయిన సంజీవులు పొలంలో పని చేద్దాం అని జైపాల్‌కు చెప్పడంతో తండ్రి మాట వినకుండా తిరిగి వచ్చి మద్యం మత్తులో ఇంట్లో ఉన్న తన తల్లిని అకారణంగా తిడుతూ కొట్టి గాయపరిచాడు. ఆమె ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

నసురుల్లాబాద్‌లో వాహనాల తనిఖీ

నవతెలంగాణ-నసురుల్లాబాద్
నసురుల్లాబాద్ మండల పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ వెంకట్‌రావు ఆధ్వర్యంలో బోధన్ బాన్సువాడ వెళ్లే రహదారిపై బుధవారం సాయంత్రం ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించడంతో పాటు ఎలాంటి అనుమతి లేని, నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలను గుర్తించారు. పత్రాలు లేని వాహనాలను విచారణ జరిపి వాహనానికి సంబంధించిన పత్రాలు లేకుండా పోలీస్‌స్టేషన్ పరిధిలో తిరిగితే వాహనాలను జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి వాహనదారులు తప్పకుండా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు దగ్గరలో ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కొత్త రైతులు రైతుబీమా చేసుకోవాలి

- ఆగస్టు 5 వరకు ఏఈవోలకు అందించాలి
- ఈ నెల 30 వరకే ఆధార్‌కార్డులో మార్పులు

నవతెలంగాణ-వర్ని
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు బీమా కలిపిస్తుందని కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చిన వారు, ఇప్పటి వరకు బీమా చేసుకొని వారు గ్రామీణ వ్యవసాయ విస్తీరణ అధికారులకు కావాలసిన పత్రాలను అందించాలని మండల వ్యవసాయ అధికారి నగేష్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికె బీమా చేసుకొని ఉన్నా రైతులు తమ ఆధార్‌కార్డులో మార్పులు, చేర్పులు ఉంటే సరి చేసుకోవాలని తెలిపారు. రైతులు ముఖ్యంగా రైతుబీమాకు ఆధార్‌కార్డు ద్వారా నమోదు చేసుకొని, తదుపరి ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఆధార్‌లో పుట్టిన తేదీలను మార్చటంతో బీమాను కోల్పోతున్నారని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వం అందించే పెన్షన్ కోసం ఆధార్‌లో పుట్టిన తేదీ మార్చుకోవటంతో 57 సంవత్సరాల పరిమితి మించి ఉండటంతో మండలంలో కొందరు బీమా పథకానికి అనర్హులుగా బీమా పొందలేక పోయారని తెలిపారు.

దివ్యాంగుల సమాజానికి స్మిత సబర్వాల్ క్షమాపణ చెప్పాలి

- విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్

నవతెలంగాణ-దోమకొండ
దివ్యాంగుల సమాజానికి స్మిత సభర్వాల్ క్షమాపణ చెప్పాలని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సర్వీసు ఉద్యోగాల్లో దివ్యాంగుల రిజర్వేషన్లు అవసరం లేదని వ్యాఖ్యానించడం సరికాదని అన్నారు. దివ్యాంగుల మనోభావాలను దెబ్బ తీయాలని ఈవిధంగా మాట్లాడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సబ్ కమిటీ చైర్మన్ పంగ ఈశ్వర్, జిల్లా అధ్యక్షులు గాడి నర్సింలు పాల్గొన్నారు.

రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందొద్దు

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-ఎడపల్లి
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దని, వ్యవసాయ భూమి కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతుకూ రుణమాఫీ తప్పకుండా అవుతుందని, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు రైతులను సూచించారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొందరికి మొదటి విడతలో రుణమాఫీ కానీ వారు తమ లోన్ అకౌంట్ నెంబర్, అలాగే బ్యాంకు ద్వారా రైతులు ఎంత ఋణం తీసుకున్నారో అమౌంట్‌ను ఒక అప్లికేషన్‌లో రాసి వాటికి ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌పుస్తకంలో జతచేసి రైతులు దరఖాస్తు ఫారాలను వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేయాలని అయన రైతులను పేర్కొన్నారు.

27న భూ సదస్సును జయప్రదం చేయండి

- బిఎల్ఎఫ్

నవతెలంగాణ-కామారెడ్డి
ఈ నెల 27న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు ఇళ్లపట్టాల సాధన కోసం బిఎల్ఎఫ్ ఆద్వర్యంలో "భూ"సదస్సు జయప్రదం చేయాలని బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు, బిఎల్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిగాద సిద్దిరాములు అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో బిఎల్‌టీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో వివిధ గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు అనేక సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు చేసుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని అన్నారు. 27న నిజామాబాద్ జిల్లా కేంద్రం న్యూఅంబేద్కర్ భవనంలో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎం.ఆంజనేయులు, బిఎల్పి కామారెడ్డి జిల్లా నాయకులు కర్రివార్ నగేష్, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయండి

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో 16 కేవీ, 25 కేవీ చిన్న ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించి, 60 కేవీ, 100 కేవీ పెద్ద ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, రైతులు బుధవారం విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విడిసి ఉపాధ్యక్షుడు ఆర్యరి గంగాధర్, గ్రామ సదర్ సల్ల నరసయ్య, వి డి సి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న వీడీసీ

కేజీబీవీ అభ్యర్థుల విద్యార్హత పత్రాలు పరిశీలన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లాలోని కేజీబీవీలలో ఖాళీగా ఉన్న పోస్టులు, కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయుటకు సబ్జెక్టుల వారిగా మెరిట్ లిస్ట్ ప్రకారం 1:3 పద్ధతిలో తాత్కాలిక జాబితాను రూపొందించి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం సమగ్రశిక్ష కొత్త కలెక్టరేట్ కార్యాలయం నిజామాబాద్‌లో ప్రదర్శించినట్టు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్వి దుర్గ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. (16) టీచింగ్ పోస్టులు, (02) స్పెషల్ ఆఫీసర్, (11) పిజి సీఆర్‌టి నర్సింగ్, (01) సీఆర్‌టి ఇంగ్లిష్, (01) సీఆర్‌టి సోషల్, (01) సీఆర్‌టి హిందీ పోస్టులు ఉన్నాయని పేర్కొనానరు. సరిచూసుకొని ఈనెల 25, 26న ఉదయం గంటల 11నుంచి 5వరకు అభ్యర్థుల నిజ విద్యాహర్హత పత్రాలు తీసుకొని సర్టిఫికెట్ పరిశీలనకు హాజరుకావాలని తెలిపారు.

నిర్బంధాలు విద్యార్థి ఉద్యమాలను అపలేవు

- జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిర్బంధాలు విద్యార్థి ఉద్యమాలను అపలేవని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో రాజేశ్వర్‌ను అర్ధరాత్రి నిజామాబాద్ నగరంలో ముందస్తుగా ఇంటి వద్ద నిర్బంధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారని, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలనీ, అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను నియమించాలనీ, నిజామాబాద్ నగరంలో మహిళా డిగ్రీ కళాశాల, జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ నిధులను విడుదల చేయాలని, సంక్షేమ యూనివర్సిటీ హాస్టల్స్‌లో మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్బంధాలను ప్రజాస్వామిక వాదులు మేధావులు ఖండించాలని తెలిపారు.

సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లు రికవరీ


వివరాలు వెల్లడిస్తున్న రైల్వే ఎస్ఐ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో ట్రైన్, ప్లాట్‌ఫామ్‌పైన గానీ, ప్రయాణికుల ఫోన్లు పోవడంతో వెంటనే రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. బుధవార రైల్వే పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే ఎస్సై మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్స్ పోయాయని వచ్చిన ఫిర్యాదులను పోలీసులు గత పది రోజుల నుంచి వాటిని శోధించి రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. మొత్తంగా 11 ఫోన్లు రికవరీ చేయడం జరిగిందని, ఈ ఫోన్‌లన్నీ రికవరీ చేయడంలో ముఖ్యంగా సిఈఐఆర్ పోర్టల్ చాలా ఉపయోగపడిందని పేర్కొన్నారు. ఫోన్‌లను బాధితులకు అప్పగిస్తామన్నారు. కార్యక్రమంలో రైల్వే పోలీసులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ఐదుగురిపై కేసు నమోదు : ఎస్ఐ విక్రమ్

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని రామడుగు గ్రామ శివారు అటివి ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురుని అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. వారివాద్దనుండి పేకముక్కలతో పాటు, 2180నగదు స్వాధీనపర్చుకున్నట్లు చెప్పారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు


కేక్ తినిపిస్తున్న మేయర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు సిర్ప రాజు, మాజీ నుడా చైర్మన్లు ప్రభాకర్ రెడ్డి సీనియర్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, బిసి సెల్ అధ్యక్షులు గాండ్ల లింగం, యస్సీ సెల్ అధ్యక్షులు నీలగిరి రాజు, కర్పోరేటర్లు విక్రమ్ గౌడ్, ధర్మపురి, ఎనుగందుల మురళి, రేసు హనుమాండ్లు, యెండల ప్రసాద్, శంకర్, అర్జున్ రాథోడ్, సాదిక్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

డిగ్రీ సిబిసిఎస్ రివాల్యుయేషన్ తేదీ ప్రకటన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ (సి బి సి ఎస్) రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ (రెగ్యులర్) ఒకటవ మూడవ, ఐదవ సెమిస్టర్ (బ్యాక్ లాగ్) పరీక్షల రివాల్యుయేషన్‌కు 03-08-2024 నుండి 05-08-2024 వరుకు దరఖాస్తు చేసుకోవచ్చని పరీక్షల తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రివల్యూషన్ ఫీజు ఒక్కోక్క పేపర్ కు రూ.500 చెల్లించాలని పేర్కొన్నారు. ఈ పరీక్షలు మే 21, 2024నుండి జూన్ 15,2024 వరకు జరిగినట్లు వివరించారు.

బ్యాక్ లాగ్ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతం

తెలంగాణా యూనివర్సిటీ అనుబంధ కళాశాలల పరిధిలోని వన్ టైం ఛాన్స్ (సిబిసిఎస్) బిఎ, బీకాం, బీఎస్సీ, బిబిఏ కోర్సులకు ఐదవ, ఆరవ సెమిస్టర్ బ్యాక్లాగ్ పరీక్షలు 22వ రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజ్ నిజామాబాద్,ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి, ఎస్ ఆర్ ఎస్ కె గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బాన్సువాడ, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆర్మూరు లో జరిగిన పరీక్షకు ఉదయం 83 మంది విద్యార్థులకు ముగ్గురు విద్యార్థులు గైరాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు ముగ్గురికి (3)ముగ్గురు విద్యార్థులు హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ పీజీ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షలు ప్రశాంతం..

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో పీజీ ఏపీఈ, ఐపిసిహెచ్, ఐఎంబిఏ, ఆరవ, ఎనిమిదవ, పదవ, మరియు ఎల్.ఎల్.బి. ఆరవ. ఎంబీఏ, ఎంసీఏ.ఒకటవ, మూడవ, ఐఎంబిఏ, ఏడవ, తొమ్మిదవ సెమిస్టర్ రెగ్యులర్ మరియు బ్యాక్ లాగ్ పరీక్షలు 08వ రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. తెలంగాణ యూనివర్సిటీ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, న్యాయ కళాశాల లో జరిగిన పరీక్షకు ఉదయం 14 మంది విద్యార్థులకు 14 మంది విద్యార్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 142 మంది విద్యార్థులకు 131 మంది విద్యార్థులు హాజరయ్యారని 11 మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

రుణాలను అందజేసి ఆదాయ మార్గాలను చూపాలి

- ట్రైనీ ఐఏఎస్ సాంకేతి కుమార్

నవతెలంగాణ-భీంగల్‌రూరల్

మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలను అందజేసి వారికి ఆదాయ మార్గాలను చూపాలని ఐకెపి సిబ్బందికి ట్రైన్ ఐఎఎస్ సాంకేతి కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని రహత్ నగర్, సికింద్రాపూర్, పెద్దమ్మకాడి తండా గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు చేపట్టి ఆర్థిక అభివృద్ధి సాధిం చాలని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వారికి ఆదాయ మార్గాలను చూపించాలని ఐకెపి సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డిఎల్‌పిఓ, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఏపిఎం రవీందర్, ఏపీఓ నర్సయ్య, ఎంపీ ఓలు గంగ మోహన్, సీసీలు కుంట శ్రీనివాస్, పూరస్తూ నరేష్ . కార్యదర్శి మాధవి టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ రత్నాకర్, మహిళా సంఘాలు సభ్యులు, రైతులు , యువకులు పాల్గొన్నారు.


మొక్కను నాటిన ట్రైనీ ఐఏఎస్

వజీరాబాకు డాక్టరేట్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల, నిజామాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న భౌతికశాస్త్ర అధ్యాపకురాలు డా. వజీరాబాను పిహెచ్‌డీ పూర్తి చేసుకుని డాక్టరేట్ ప్రదానం అయిన సందర్భంగా కళాశాలలో స్టాఫ్ క్లబ్ తరఫున సన్మాన కార్యక్రమం నిర్వహించామని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి రామ్‌మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గీతం యూనివర్సిటీలో భౌతికశాస్త్రం విభాగం పిహెడ్ డా. వజీరాబాను యూనివర్సిటీ 2 'స్టడీ ఆఫ్ స్ట్రక్చరల్, మాగ్నెటిక్ అండ్ డైఎలక్ట్రిక్ ప్రాపర్టీస్ ఆఫ్ బిస్మత్ అండ్ డిస్ప్రోసియం సబ్స్టిట్యూటెడ్ నికిల్ ఫెర్రైట్' అనే అంశంపై పరిశోధనకుగాను డాక్టరేట్ ప్రదానం జరిగిందని వారు తెలిపారు. ఇందుకు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందన తెలిపారు.

పసుపు రైతులను మోసం చేసిన బిజెపి ప్రభుత్వం

- కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీణ్
- ఎంపీ అరవింద్ రైతులకు క్షమాపణ చెప్పాలి
- పసుపు రైతులతో కలిసి ఉద్యమంలో పాల్గొనాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

పసుపు రైతులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగేల ప్రవీణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పసుపు బోర్డు పేరును వాడుకొని నిజామాబాద్ ఎంపీగా రెండవసారి గెలిచిన ధర్మపురి అరవింద్, బిజెపి ప్రభుత్వం పసుపు రైతులను దగా చేశారన్నారు. సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎన్నికల సమయంలో మహబూబ్‌నగర్, నిజామాబాద్ ప్రచార సభల్లో ప్రకటన చేసి ఇన్ని రోజులు అవుతున్న పసుపు బోర్డుకు అతిగతి లేకుండా పోయిందన్నారు. కనీసం పసుపు బోర్డును ఇప్పటి వరకు ఎక్కడ ఏర్పాటు చేస్తారో కూడా ప్రకటన చేయలేదని తెలిపారు. దీన్ని బట్టి చూస్తే పసుపు బోర్డు మాట మోసపూరితమైన వాగ్దానం అని తెలిసిపోయిందని విమర్శించారు.

కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో పసుపు బోర్డు ప్రస్తావన, బోర్డుకు నిధుల కేటాయింపు ఊసే లేకపోవడం ఈ ప్రాంత రైతులకు తీవ్రమైన నిరాశ మిగిల్చిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు గానీ, రైతులను ప్రోత్సహించే విధంగా బిందు సేద్య పరికరాలు, ఏ విధమైన పథకాలకు నిధులు కేటాయించకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ధర్మపురి అరవింద్ రాజీనామా చేసి రైతులకు క్షమాపణ చెప్పి రైతులతో కలిసి ఉద్యమంలో పాల్గొని పసుపు బోర్డు తీసుకురావాలన్నారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అడుగడుగునా నిలదీస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు తక్కురి దేవేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లాకొండ రాజేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకేట బుచ్చన్న, పాలేపు నర్సయ్య, ఉట్నూర్ ప్రదీప్, సుంకేట శ్రీనివాస్, కొమ్ముల రాజేందర్, సింగిరెడ్డి శేఖర్, వేములవాడ జగదీశ్, రేవతి గంగాధర్, మోహన్ నాయక్, వేముల గంగారెడ్డి, తెడ్డు రమేష్, నల్ల గణేష్, సాయి, పూజారీ శేఖర్, రవీందర్, ఆనంద్, నరేందర్, అజ్మత్ హుస్సేన్, గణేష్, బోనగిరి లక్ష్మణ్, మణికంఠ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పడిగెల ప్రవీణ్

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-కంఠేశ్వర్

రైలులో నుంచి ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి చెందినట్టు రైల్వే ఎస్సై సాయిరెడ్డి బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని సిర్నాపల్లి రైల్వే స్టేషన్ మెయిన్ లైన్ యార్డ్ వద్ద కదులుతున్న రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి ఓ వ్యక్తి మృతి చెందినట్టు తెలిపారు. మృతి చెందిన మగ వ్యక్తి వయస్సు సుమారుగా (35) ఉంటాయని పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్టు రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. మృతుని వివరాలు తెలిస్తే రైల్వే హెడ్ కానిస్టేబుల్ హన్మండ్లు నెంబర్ 9440999341కు, లేదా రైల్వే ఎస్సై సాయిరెడ్డి 8712658591 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

హామీల పేరుతో కాలయాపన

- మహిళ మోర్చా జిల్లా అధ్యక్షులు పంచారెడ్డి ప్రవళిక


మాట్లాడుతున్న కార్పొరేటర్ ప్రవళిక

నవతెలంగాణ-మాక్లూర్

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో కాలయాపన చేస్తుందని మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు, కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవళిక అన్నారు. బుధవారం మండలంలోని మామిడిపల్లి గ్రామ శివారులో గల వంజర సంఘంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యకమానికి ఆమె హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేసే వరకు కార్యకర్తలు ప్రజల పక్షాన పోరాటం చేయాలని, వచ్చే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందాలాని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్ నాయక్, జిల్లా కార్యదర్శి సంతోష్, అనిల్ కుమార్, ఓ బిసి అసెంబ్లీ కన్వీనర్ వినోద్, ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్, రాజు, మాజీ ఎంపీటీసీ ఒడెన్న, సీనియర్ నాయకులు బడుగు సత్యం, ముపేడి గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం సంబరాలు



ఎన్నికైన నూతన కార్యవర్గం

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ 2024-25 నూతన అధ్యక్షుడు రజనీష్ కిరాడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పెర్కిట్ చాందిని బాంక్వెట్ హాల్, రోటరీ క్లబ్ ఆఫ్ 37వ ఇన్స్టాలేషన్ సెర్మనీ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామ్ ప్రసాద్, డీజీఈ విశిష్ట అతిథిగా ఎన్వీ హన్మంత్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా మార గంగారెడ్డి,మార్క్ ఫెడ్ చైర్మన్, ఆకుల అశోక్,డిప్యూటీ గవర్నర్, ఇంట్రడక్షన్ ఆఫీసర్ జ్ఞాన ప్రకాష్ అసిస్టెంట్ గవర్నర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ అధ్యక్షులు రొటేరియన్ గోపికృష్ణ, కార్యదర్శి తులసి పట్వారి, కోశాధికారి లక్ష్మీనారాయణ పదవీ కాలం పూర్తి కావడంతో వివిధ విభాగాల్లో వారు సాధించిన అవార్డ్స్, రివార్డ్స్ గురించి తెలియజేశారు. తర్వాత 2024-25 రోటరీ క్లబ్ నూతన అధ్యక్షులుగా రజనీష్ కిరాడ్ కార్యదర్శిగా రాస ఆనంద్, కోశాధికారిగా పిట్ల శశిధర్ లతో పాటు కార్యవర్గ సభ్యులతో ముఖ్య అతిథి రామ్ ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. 8 మంది నూతన సభ్యులను చేర్చుకున్నారు.ఈ సందర్భంగా డిజిఈ రామ్ ప్రసాద్,ఎన్ వి హనుమంత్ రెడ్డి లు మాట్లాడుతూ రోటరీ అంటేనే సేవా దృక్పథమని ఎప్పుడూ ఏదో ఒక పనిలో బిజీగా ఉండే మనం సమాజంలో అణగారిన జీవితాల గురించి ఆలోచించి చేయూత నందించాలని అన్నారు. తమకున్న సంపాదనలో ఎంతో కొంత సమాజంలోని ఇతరులకు వెచ్చించి, మనలోని దాతృత్వాన్ని చాటాలని తెలిపారు. ఈ రోటరీ సంస్థలో నూతన సభ్యులను చేర్పించి ముందుకు సాగాలని, సమాజానికి ఉపయుక్తమయ్యే ఏడు విభాగాలలోని అంశాలతో వినూత్న కార్యక్రమాలను మేళవించి సభ్యుల సహాయ సహకారాలతో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ తన 21 వసంతాల అనుభవంతో రోటరీ సేవల్ని నలు దిశలా వ్యాపింప చేస్తానని సభ్యులందరినీ కలుపుకొనిపోతూ కార్యక్రమాలను చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమానికి సభ్యులతో పాటు వారి వారి బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసకొత్తూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త అయినటువంటి బండి దశరత్ బుధవారం ఉదయం అనారోగ్యం మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు విషయాన్ని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన చొరవతో బండి దశరత్ అంత్యక్రియలకు రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో కిషన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగేల ప్రవీణ్, నాయకులు తెడ్డు రమేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

సంతానలేమితో బాధపడేవారికి వరం ఐవీఎఫ్

- సహజ గర్భాధారణలాగే ఐవీఎఫ్
- సహజంగా పుట్టే పిల్లల్లాగే ఉంటారు
- డాక్టర్ అర్చన
- నేడు వరల్డ్ ఐవీఎఫ్ డే



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఐవిఎఫ్‌తో గర్భాధారణ వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవు సురక్షితం అని, ప్రపంచవ్యాప్తంగా సంతానాలేమితో బాధపడే వారి సంఖ్య అధికమవుతుందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్వో) సరికొత్త నివేదికలో సంతానలేమితో ఉన్నవారి వ్యాప్తి 17.5 శాతం అంటే ప్రతి ఆరుగురిలో ఒకరు ఇన్ఫెర్టిలిటీ సమస్యతో సతమవుతున్నారని డాక్టర్ ఎల్.అర్చన నవతెలంగాణ పత్రికకు తెలిపారు. నేడు ప్రపంచ ఐవిఎఫ్ (కృతిమ గర్భాధారణ) దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో కంటే ఇప్పుడు ఆడవారితోపాటు పురుషుల్లో కూడా సంతానలేని పెరగడం గమనార్హం. సంతానలేమికి గల చికిత్సలో అన్నిటికంటే ముందుగా, ఎక్కువ సక్సెస్ రేటు ఐవిఎఫ్ (ఇన్ వెటిరో ఫెర్టిలైజేషన్) తో మొదటి టెస్ట్ ట్యూబ్ బేబీ 'లూసీ బ్రౌన్' పుట్టి నాలుగు దశాబ్దాలు గడిచిన తర్వాత గ్రామీణ ప్రాంతాల వారికి కూడా అందుబాటులోని ఖర్చుతో ఈ ఆధునిక సౌకర్యం కల్పించడం ఫినాకిల్ ఫర్టిలిటీకి సాధ్యమవుతుంది. గ్రామీణ ప్రాంతాల వారికి సైతం సేవలందించడమే ప్రపంచ స్థాయి పరికరాలు, పద్ధతు లను అందుబా టులోకి తీసుకురా వడం జరిగిందని 'ప్రపంచ ఐఎఫ్ డే' సందర్భంగా ఐవీఎఫ్ పద్ధతి పైన ఉన్న అపోహలపై ఆమె వివరించారు.

ఐవిఎఫ్‌తో పుట్టిన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారా...?

1978 జులై 25న ఐవిఎఫ్ ద్వారా మొదటి పుట్టిన బేబీ లూయిస్ బ్రౌన్. ఆయన పుట్టి నాలుగు దశాబ్దాలు అయింది. ఇప్పటివరకు 8 మిలియన్ల పిల్లలు ఐవీఎస్ పద్ధతి ద్వారానే జన్మించారు. ఇప్పటివరకు చేసిన రీసెర్చ్‌లో సహజ గర్భం ద్వారా పుట్టిన పిల్లలకు ఐవిఎఫ్ ద్వారా పుట్టిన పిల్లలకు ఎటువంటి తేడా లేదు. ఉండదు.

ఐవిఎఫ్ ద్వారా కవలలు పుట్టే అవకాశం ఉందా...?

ఐవీఎఫ్ పద్ధతిలో ఎంబ్రోస్‌తో అండాలను, వీర్యకణాలతో కలిపితే వచ్చే పిండాలను గర్భసంచిలో ప్రవేశపెడతాం. ఈ పద్ధతిలో మునుపు 2 లేక 3 పిండాలను పెట్టేవారు. అందువల్ల ఐవీఎఫ్‌లో కవలలు పుట్టే అవకాశం పెరుగుతుంది, కానీ ఇప్పుడు పెరుగుతున్న టెక్నాలజీతో ఒక్క ఎంబ్రాస్‌తో కూడా గర్భం దాల్చే అవకాశాలు మెరిగుపడ్డయి.

ఐవిఎఫ్ పద్ధతితో నొప్పి ఉంటుందా..?

ఐవీఎఫ్ పద్ధతిలో ఆడవారికి 10 - 12 రోజులపాటు కొన్ని ఇంజక్షన్స్ ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. ఆ తర్వాత అండాలను తీసి వీర్యకణాలతో కలిపి అలా పెరిగిన ఒక ఎంబ్రోస్‌ని గర్భసంచిలో ప్రవేశపెడతాం. ఈ ప్రక్రియ ఎంబ్రాస్ ట్రాన్స్‌ఫర్ అంటాం. ఇవన్నీ చేసి ఒకేరోజులోనే ఇంటికి పంపే అవకాశం ఉంటుంది. ఈ పద్ధతితో నొప్పి అనేది చాలా తక్కువ.

ఐవీఎఫ్ పద్ధతితో గర్భధారణ అయితే 9 నెలలు విశ్రాంతి అవసరమా....?

ఐవిఎఫ్ ద్వారా గర్భం దాల్చిన తర్వాత ఒకటి, రెండు నెలలు మాత్రమే జాగ్రత్త తీసుకోవాల్సిన అంశాలు తెలియజేస్తాం, ఆ తర్వాత సహజంగా గర్భం దాల్చిన వారి విధంగానే ఆఫీసు, ఇంటి పనులు, ఇతర పనులు చేసుకోవచ్చు.

ఐవిఎఫ్ తో గర్భం దాల్చితే సిజేరియన్ అవసరమా...?

ఐవిఎఫ్‌తో గర్భం దాల్చిన వారికి నార్మల్ డెలివరీ అవకాశాలు ఉంటాయి. నార్మల్ డెలివరీ ఖచ్చితంగా చేసుకోవచ్చు. ఐవీఎఫ్ గర్భధారణ కూడా నార్మల్ ప్రెగ్నెన్సీ లాగానే ఉంటుంది. వేరే ఇతర కారణాలతో అయితే సిజేరియన్ చేయాల్సిన పరిస్థితి వస్తే తప్ప ఐవీఎఫ్ వల్ల సిజరియన్ చేయవలసిన అవసరం అసలే ఉండదు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | జులై 25, 2024 | www.navatelangana.com

విద్యారంగాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

ఏఐపీఎస్‌యూ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని విస్మరించిందని ఏఐపీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బోడ.అనిల్ అన్నారు. అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం (ఏఐపిఎస్యు) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి చిన్నచూపు చూయించిందని నిరసన కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బోడ.అనిల్ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ రెండు రాష్ట్రాలకే పరిమితం చేస్తూ విద్యారంగానికి పూర్తిగా విస్మరించారన్నారు. కొఠారి కమిషన్ ప్రకారం విద్యారంగానికి 10 శాతం కేటాయించాల్సి ఉండంగా కేవలం 2.7 శాతం మాత్రమే కేటాయించారని తెలిపారు. విశ్వవిద్యాలయాలకు గతం కంటే మరింతగా నిధులు తగ్గించారని అన్నారు. మళ్లీ పునరాలోచించి విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు దినేష్, సిద్దు, రాజేష్, సందీప్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి మొండి చేయి

బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు రమణ

నవతెలంగాణ-ఆర్మూర్



దేశంలో విద్యా రంగానికి కనీస బడ్జెట్ కేటాయించని కేంద్ర ప్రభుత్వమని బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండి రమణ బుధవారం ధ్వజమెత్తారు. బిజెపి నిరుద్యోగులపై మాట తప్పిందని నిరుద్యోగం లేని దేశంగా భారతదేశం చేస్తాం అన్న మోడీ విద్యారంగానికి ఈ బడ్జెట్ నిరాశపరిచిందని అన్నారు. కేంద్రానికి అత్యంత టాక్స్ కట్టే రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం కూడా ఉందని అలాంటి తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో పేరు కూడా లేకుండా చేసిన కుట్రపూరితంగా వ్యవహరించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది ఎంపీలు గా ఉన్న బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలం అయ్యారని తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోవు రోజుల్లో బిజెపికి తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.

బడ్జెట్లో విద్యారంగానికి మొండి చెయ్యి

● ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేంద్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ విద్యారంగానికి తీవ్ర మొండి చెయ్యి చూపించింది. గత ఓటాన్ బడ్జెట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు, ఇప్పుడు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు కేవలం 0.1 మాత్రమే బడ్జెట్ ను పెంచారు. బడ్జెట్ మొత్తంలో పెరిగినట్లు ఉన్న గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ తగ్గింది. గత మొత్తం బడ్జెట్ 45,03,638 కోట్ల నుండి 48,21,000 కోట్లకు పెరిగింది. అంటే 7 శాతం బడ్జెట్ పెరిగింది. కానీ విద్యారంగానికి తీవ్రంగా నిధులను తగ్గించారు. గత ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌లో విద్యారంగానికి 1,12,899(2.5శాతం) కోట్లు బడ్జెట్ కేటయింపులు చేసిన కేంద్రంలో బడ్జెట్‌లో ప్రతిపాదించిన డిజిటల్ గ్రంథాలయం నిధులు, జాతీయ విద్యా మిషన్ నిధులు, ఏకలవ్య పాఠశాలలో టీచర్ పోస్టులు భర్తీ 157, నర్సింగ్ కళాశాలలు, ఐటీఐలకు బడ్జెట్ వంటి అంశాలను ప్రస్తావనే లేదు. గత నిధులు పూర్తిగా ఖర్చు చేయకుండా పేపర్‌పైనే బడ్జెట్‌ను చూపిస్తుంది. ఉన్నత విద్యా సంస్థలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు అభివృద్ధి కోసం నిధులు ఇచ్చే యుజిసికి భారీగా నిధులు కోతపెట్టారు. అలాగే గత బడ్జెట్‌లో యుజీసీకి 5.360 కోట్లు కేటాయించగా క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తున్నారు. 2023లో యుజిసికి 6409 కోట్ల రూపాయలు మాత్రమే యుజిసికి కేటాయించారు. కేంద్ర యూనివర్సిటీలకు గతం కంటే స్వల్పంగా నిధులు పెంచారు. గత బడ్జెట్లో 14,903.87 కోట్లు కేటాయింపులు చేస్తే ప్రస్తుతం 15,928 కోట్లు కేటాయించారు. సెంట్రల్ యూనివర్సిటీ నూతన భవనాలు, ఫెలోషిప్ పెంపు, హాస్టల్స్ నిర్మాణం గురించి అభివృద్ధికి నిధుల ప్రస్తావన లేదు. ఐఐటీలను గత బడ్జెట్లో 9661.50 కోట్లు ఈ బడ్జెట్లో 10,324.50 కోట్లు కేటాయింపులు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ గురించి, పరిశోధనలకు ప్రత్యేక నిధులు కేటాయింపులు గురించి, ఈ బడ్జెట్ లో ప్రస్తావన తీసుకొని రాలేదు. ఎన్ఐటీలకు గత సంవత్సరం 4820.60 కేటాయిస్తే ఈ సంవత్సరం 5040 కోట్లు - ఐఐఎస్ ఆర్ గత సంవత్సరం 815.40కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం 918.27 కోట్లు కేటాయించారు. ఐఐఎస్ ఆర్ లకు గత సంవత్సరం 1462 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం 1540 కోట్లు కేటాయించారు. అంటే పరిశోధనలకు ప్రధాన కేంద్రాలైన ఈ విద్యా సంస్థలలో నిధులను అభివృద్ధికి మౌలిక సదుపాయాల కోసం కాకుండా వాటి నిర్వహణ కోసం మాత్రమే కేటాయిస్తుంది. దేశంలో పాఠశాల విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని అనేక నివేదికలు చెబుతున్నాయి. అసర్ రిపోర్ట్, అసోచామ్ రిపోర్టులు దేశంలో ఒక లక్ష టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సరైన మౌలిక సదుపాయాలు లేవని, టాయిలెట్స్, భవనాలు కనీసం కరెంట్ సౌకర్యం లేకుండా ఉన్నాయని నివేదికలు చెబుతుంటే, బడ్జెట్లో మాత్రం పాఠశాల విద్యకు గత బడ్జెట్లో 68,804.85 కేటాయిస్తే ఈ సంవత్సరం 71,50893 కోట్లు కేటాయించారు. ఉన్నత విద్యకు గత బడ్జెట్లో 44,094.62 కోట్లు కేటాయిస్తే, ఈ బడ్జెట్లో 53,196.28.కోట్లు కేటాయించారు. బిజెపి ప్రభుత్వం ఈ దేశంలో సమూల మార్పులు తెచ్చే, భవిష్యత్ మార్చే నూతన విద్యావిధానం 2020, దాని ప్రతిపాదనలు ఈ దేశంలో అమలు చేయాలంటే కనీసం 6శాతం నిధులు (4,82,100) కోట్ల నిధులు అవసరం అని చెబితే ప్రభుత్వం ప్రస్తుతం లక్ష కోట్లు కేటాయించి చేతులు దులుపుకుంది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను సవరించి, విద్యా అభివృద్ధికి ప్రభుత్వ రంగంలో ఉన్నత విద్య అభివృద్ధి కోసం చర్యలు తీసుకొని నిధులు కేటాయించాలి.



టీయూ రాష్ట్ర బడ్జెట్లో 200 కోట్లు కేటాయించాలి

● టీయూ పీడీఎస్‌యూ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో 200 కోట్లు కేటాయించాలని తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ నాయకులు రవీందర్, అక్షయ్ డిమాండ్ చేశారు. బుధవారం యూనివర్సిటీ లోని ఓల్డ్ బాయ్స్ హాస్టల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీని గత పాలకులు, వైస్ ఛాన్సలర్లు ధ్వంసం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం పాటు పడాలని, రాష్ట్ర బడ్జెట్‌లో యూనివర్సిటీకి 200 కోట్లు కేటాయించాలని, రెగ్యులర్ వీసీలను నియమించాలని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, యూనివర్సిటీ హాస్టల్స్‌లో నాణ్యమైన భోజనం అందించాలని, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ను అక్రమ నిర్బంధాన్ని ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, అర్జున్, రాకేష్ ,సాయి కృష్ణ, సాయి ప్రకాష్ మన్యంకొండ పాల్గొన్నారు.

బీజేపీది తెలంగాణ ప్రజలపై సవతి తల్లి ప్రేమ

● మండల అధ్యక్షుడు సాయిరెడ్డి

నవతెలంగాణ-మోపాల్



ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల తెలంగాణ ప్రజలపై భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని అన్నారు. కేవలం తమ మిత్రపక్షమైన ఆంధ్రప్రదేశ్, బీహార్ కు మాత్రమే పెద్ద పీట వేసిందని తెలిపారు. అసలే తెలంగాణ లోటు బడ్జెట్ తో ఉంటే ఈ బడ్జెట్ ఊరట కలిగిస్తుందని తెలంగాణ ప్రజలు ఎదురు చూసారని కానీ చివరకు నిరాశే మిగిలిందని అన్నారు. బీజేపీ ఎంపీలు మాటలకే పరిమితమయ్యారే తప్ప రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని తెలిపారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న కూడా రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునర్ఆలోచించి తెలంగాణ రాష్ట్రానికి రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీల నెరవేర్చాలని, అలాగే తెలంగాణ ప్రజలపై సవతి తల్లి ప్రేమ చూపించకుండా తెలంగాణకు న్యాయం చేయాలని వారు కోరారు.

తెలంగాణకు ఉపయోగం లేని బడ్జెట్

● కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగాధర్

నవతెలంగాణ - మాక్లూర్



కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేదు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో ఏరి కోరి ఏ పార్టీకి ఓటు వేయకుండా కేవలం బిజెపి శ్రేణులు 8 సీట్లను గెలిపించుకున్నారు. కానీ ఒరిగింది ఏమీ లేదు. నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ ప్రాంతంలోని జక్రాన్‌పల్లి విమానాశ్రయం, నిజామాబాద్ నుండి ఆదిలాబాద్ రైల్వే మార్గం, బోధన్ నుంచి బొంబాయి రైలు మార్గం మాటే లేదు. ముఖ్యంగా అన్ని ఆశలు పెట్టుకున్న రైతు బోర్డు కొరకు ఎటువంటి బడ్జెట్ కేటాయింపులు జరగనే లేదు. పేదలకు కొట్టి ధనికులకు దోచిపెట్టినట్లు ఉంది. నాలుగు లేబర్ కోడ్లను అదేవిధంగా ఉంచి ఎటువంటి పర్మిషన్ లేకుండా పారిశ్రామికవేత్తలకు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని అనుమతులు ఇవ్వడం సరికాదు. ఉద్యోగ అవకాశాలు గురించి ఏమి చర్చించకపోవడం, బడ్జెట్ కేటాయించక పోవడం, బోధన్‌లో మూతబడ్డ షుగర్ ఫ్యాక్టరీ కి నిధులు కేటాయించక పోవడం విచారకరం.

ఇసుక వేలం

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలో ఇటీవల రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న 12 ట్రిప్పుల ఇసుకను బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో వేలం వేశారు. పోతంగల్‌కు చెందిన గంగాధర్ 26వేల రూపాయలకు వేలంలో దక్కించుకున్నట్లు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు.

సొంత వైద్యం వద్దు

స్పెషలిస్టుల వద్ద చూయించుకోవాలి

చర్మ వ్యాధుల నిపుణులు వెంకటరమణ

నవతెలంగాణ-ఆర్మూర్



సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సొంత వైద్యం మానుకొని స్పెషలిస్టుల వద్దనే చూయించుకోవాలని పట్టణానికి చెందిన చర్మ వ్యాధుల నిపుణులు వెంకటరమణ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంకా మూఢనమ్మకాల జోరు కొనసాగుతుందని, చిన్న పిల్లలకు పోచమ్మ, అమ్మవారు అంటూ అశ్రద్ధ చేస్తూ, కొన్ని గ్రామాలలో చెట్ల మందులను సైతం వాడుతున్నారని అన్నారు. చర్మ సమస్యలు తీవ్రతరం కాగానే స్పెషలిస్టులకు చూపించడం చేస్తున్నారని తెలిపారు. తెలిసి తెలియని మందులు వాడటం మంచిది కాదని, సొంతంగా మందులను మెడికల్ షాపులలో తీసుకోవడం సరికాదని అన్నారు. ముఖ్యంగా చర్మంను తడిగా ఉంచుకోవద్దని, పొడి బట్టలనే వేసుకోవాలని, టవల్స్ ఇతరత్రా ఒకరివి మరొకరు వాడవద్దని సూచించారు. వీలైనంత వరకు వ్యాధి ముదరకముందే స్పెషలిస్టులను సంప్రదించాలని కోరారు.

టీజీఎస్‌ఆర్‌టిసి డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ

నవతెలంగాణ-ఆర్మూర్

టీజీఎస్ ఆర్‌టిసి ప్రయాణికులకు సౌకర్యమైన, సుఖవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని డిపో మేనేజర్ రవికుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రమాద రహిత వారోత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రమాదాలు తగ్గించేందుకు తాము ప్రయత్నిస్తున్నా మన్నారు. డ్రైవర్లకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు డ్రైవర్లు కార్యాచరణను పాటించాలని ఆయన కోరారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- డాక్టర్ ఆస్మా అఫ్రీన్

నవతెలంగాణ-సదాశివనగర్

సీజనల్ వ్యాధులపై అందరూ అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ఆస్మా అఫ్రీన్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డెంగ్యూ, మలేరియా వ్యాధి నివారణకు ఉచిత హోమియోపతి మందులను హోమియోపతి మెడికల్ ఆఫీసర్ శ్రీలేఖతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో సీజనల్ వ్యాధులతో పాటు డెంగీ, మలేరియా లాంటి జ్వరాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వాటి నివారణ కోసం ఉచితంగా హోమియోపతి మందులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నాగరాజు, ఫార్మసిస్ట్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని ఏఆర్‌పీ క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు ఎడపల్లి పోలీస్ స్టేషన్ జమిందార్ భీమ్రావు మాదకద్రవ్యాల నివారణపై బుధవారం అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడారు. మత్తు పదార్థాలు తీసుకోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ఇబ్బందికరంగానూ చీకటి మయంగా మారుతుందని ఆ మత్తు పదార్థాలు జీవితాలకు ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తుందని విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో పాటు మంచి అలవాట్లను చేసుకొని ముందుకు నడవాలని ఎలాంటి దురాలవాట్లకు బానిసకావొద్దని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎడపల్లి పోలీస్ కానిస్టేబుల్స్ గణేష్, కేశవ్, లాల్, ఉపాధ్యాయులు సాయిలు, సరిత, స్రవంతి, సురేందరగౌడ్, రాజేశ్వర్, రాజ్యలక్ష్మి, భూషణ్, సీఆర్పీ సుమలత విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్పిఎస్ సంస్థాగత నిర్మాణం చేపట్టాలి

● ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు సరికెళ్ళ పోశెట్టి మాదిగ

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న సరికెళ్ల మాదిగ

ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం చేపట్టాలని, ఎమ్మార్పీఎస్ జెండా గద్దెల నిర్మాణం చేసి ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయాలని, వికలాంగుల పెన్షన్ పెంపు కోసం విహెచ్పిఎస్ చేసే పోరాటంలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు సరికెళ్ల పోశెట్టి మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల జిల్లా సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ అధ్యక్షతన జరిగిని సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు సరికెళ్ల పోశెట్టి మాదిగ హాజరయ్యారు. ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పోషెట్టి మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్, ఏంఎస్‌పి, అన్ని అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం గ్రామగ్రామాన చేపట్టాలని, జెండా గద్దెలు గ్రామగ్రామాన నిర్మించి జెండాలు ఆవిష్కరణ చెయ్యాలని అన్నారు. 30 యేండ్ల వర్గీకరణ పోరాటం చివరి దశకు వచ్చింది. వచ్చే ఆగస్టు నెల ఆఖరి వారంలో సుప్రీం కోర్టు తీర్పు వచ్చే అవకాశం ఉన్నందున గ్రామగ్రామాన కమిటీ నిర్మాణాలు బలంగా సంస్థాగతంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ, విహెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ, ఏంఎస్పీ జాతీయ నాయకులు మానికొల్ల గంగాధర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు రొడ్డ ప్రవీణ్ మాదిగ, ఏంఎంఎస్ జాతీయ నాయకురాలు యమున మాదిగ, సత్తెక్క మాదిగ, ఏం ఎస్ పి జిల్లా నాయకులు మంద ప్రభాకర్ మాదిగ, వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బీరప్ప, ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు పద్మ సావిత్రి, లావణ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నాగం ప్రదీప్ మాదిగ, ఏంఎస్ఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

బీర్కూర్ ఎంపిఓగా మేహబూబ్

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బీర్కూర్ మండల ఎంపీఓగా బదిలీపై వచ్చిన మహబూబ్‌కు బీర్కూర్ మండల పరిషత్ సూపరింటెండెంట్ భానుప్రకాష్, సిబ్బంది ఘన స్వాగతం పలుకుతూ వారికి సన్మానించారు. బీర్కూర్ ఎంపీఓగా విధులు నిర్వహించిన అధికారి అనిత నిజాంసాగర్‌కు బదిలీ అయ్యారు. నేడు బీర్కూర్ ఎంపిఓ మెహబూబ్ గతంలో బిచ్కుంద మండలంలో విధులు నిర్వహించి బీర్కూర్‌కు బదిలీపై వచ్చారు. దీని రాక సందర్భంగా బీర్కూర్ మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు హాజరయ్యారు. మండల పరిషత్ సూపరింటెండెంట్ భాను ఆధ్వర్యంలో ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. నూతనంగా వచ్చిన ఎంపీఓకు కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ భానుప్రకాష్, కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, సుజాత, కృష్ణకుమారి, మోహన్, నవీన్, ప్రకాష్, నవీన్, సతీష్, గురునాథ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితులు పాల్గొన్నారు.

కార్మికవర్గాన్ని పట్టించుకోని కేంద్రబడ్జెట్

● భారత కార్మిక సంఘాల సమాఖ్య

● నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బి.భూమన్న

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికవర్గాన్ని పట్టించుకోలేదు.

దేశవ్యాప్తంగా గల 30 కోట్ల కార్మికులకు తీవ్రమైన నిరాశ మిగిలిందనిభారత కార్మిక సంఘాల సమాఖ్య నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బి.భూమన్న అన్నారు. బుధవారం నిజామాబాద్ నగరంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాసిందని, బడ్జెట్లో కేటాయింపులు లేవని అన్నారు. కార్మికుల గురించి యూనియన్ బడ్జెట్ లో దష్టి సారించాలని, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు కావాలని చాలా కాలంగా డిమాండ్ ఉందని తెలిపారు. 2016 అక్టోబర్ లో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం కింద ప్రతి కార్మికుడికి నెలకు 26 వేల రూపాయలు ఉండాలని, దాని అమలుకు ఎలాంటి చర్య చేపట్టలేదని, ప్రావిడెంట్ ఫండ్‌లో కార్మికులకు ఇవ్వాల్సిన వడ్డీని పెంచి ఉండాల్సిందని తెలిపారు. ఈ శ్రమ్ కింద దరఖాస్తులు సేకరించబడ్డాయి. కానీ వాటికి అతి గతి లేదని, ఈ స్కీముకు బడ్జెట్లో నిధులు కేటాయించి ఉంటారని భావించామని అన్నారు. పునరాలోచన చేసి కార్మికులకు మేలు చేసేలా బడ్జెట్లో మార్పులు చేయాలని తెలిపారు. సమావేశంలో హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎం మోహన్, జిల్లా నాయకులు రాజు భవన నిర్మాణ కార్మిక సంఘం తరపున శంషు పాల్గొన్నారు.

ఎంపీ విజయసాయి పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి

నవతెలంగాణ-బోధన్

వైఎస్సార్‌సీపీ ఎం.పీ రాజ్యసభ సభ్యుడు విజయ్ సాయిరెడ్డి ఉన్నత ఉద్యోగితో అనైతిక సంబంధం కలిగి ఉన్నాడనే ఆరోపణలు ఎదుర్కొన్న విజయ సాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది సీ.హెచ్.వి.హన్మంతరావు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విజయ్ సాయిరెడ్డి విశాఖపట్నంలో పలు అక్రమాలకు పాల్పడినట్లు బాధితులు ఆరోపిస్తున్నా విషయాన్ని ఆయన గుర్తుచేశారు. రాజకీయ ఉన్నత పదవులను అడ్డంగా పెట్టుకొని అక్రమాలకు, అనైతిక సంబంధాలకు పాటుపడ్డ విజయ్ సాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ప్రజాస్వామిక వాదులందరూ కోరుతున్నారని అన్నారు. దీంతోపాటు విజయ సాయిరెడ్డి అక్రమాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం విజయ సాయిరెడ్డి అక్రమ చర్యలను కూలంకుషంగా పరిశీలించడంతో పాటు ఆయనకు సహకరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్రామ, మండల కమిటీలు ఏర్పాటు చేయాలి

● ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు

నవతెలంగాణ- కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో కార్యక్రమాలపై దృష్టి సారించాలని, గ్రామ కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రోడ్ల భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కమిటీల ఏర్పాటుతో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేయాలని మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కార్యక్రమాలు సజావుగా జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాచారెడ్డి మండల అధ్యక్షులు బట్ట రమేష్, రామారెడ్డి మండల అధ్యక్షుడు రాజనర్సు, మహిళా మండలాధ్యక్షురాలు లావణ్య, రాజంపేట మండలాధ్యక్షురాలు సుజాత, సాయిలు, ఎల్లంపేట అధ్యక్షులు నాగరాజు, సాయమ్మ దీన మహేశ్వరి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకుంఠధామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి

● ఎంపీడీవో శ్రీనివాస్



మొక్కను నాటుతున్న ఎంపీడీవో

నవతెలంగాణ-జుక్కల్

వైకుంఠధామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని గుండూర్ జీపీ గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వైకుంఠధామం, హరితహారం, కంపోండ్‌షెడ్‌లు, పల్లెప్రకృతివనం పనులను పరిశీలించారు. ప్రస్తుతం వాటిలో గడ్డి, ముళ్లపొదలు పెరగడంతో తొలగించాలని జీపీ సెక్రెటరీని ఆదేశించారు. వనమహోత్సవంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలను నాటారు. మొక్కలు నాటే గుంతలను పరిశీలించారు. గ్రామాలలో నిర్లక్ష్యంగా అధికారులు నిర్లక్ష్యం చేయకుండా గ్రామాల అభివృద్ధిపైన దృష్టి కేంద్రికరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు సమయపాలన పాటించాలి

మున్సిపల్ కమిషనర్ రాజు



నవతెలంగాణ-ఆర్మూర్

వర్షాకాలం దృష్ట్యా వైద్యులు సమయపాలన పాటించాలని స్వామి కమిషనర్ రాజు అన్నారు. బుధవారం సీజనల్ వ్యాధులు వస్తున్నందున వాటికి సరిపడా మందులు ఏరియా ఆస్పత్రి, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, బస్తీ దవాఖానాలో ఉన్నాయో.. లేవో అలాగే వైద్య సిబ్బంది సకాలంలో వస్తున్నారా.. లేదా అని హాజరు పట్టికను పరిశీలించారు. అందుబాటులో అన్ని రకాల మందులను ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి తెలిపారు. సమయపాలన పాటించాలని, సెలవులు కూడా అత్యవసరం అయితే మాత్రమే పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పూర్ణమౌళి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, మున్సిపల్ సిబ్బంది వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో పారిశుధ్య ఇబ్బందులను తొలగించాలి

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ఒకటవ వార్డు కాలనీలో పారిశుధ్య సమస్యలు లేకుండా తక్షణమే ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ శంకర్‌కు, ఆర్డీఓ రాజేశ్వర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ బోధన్ ఇంచార్జ్ జునైద్ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ.. కాలనీలో సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, అలాగే సరిపడా తాగునీరు అందడం లేదని తెలిపారు. సరిపడా వీధిదీపాలు లేవని కావున ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో కాలనీలో దోమల బెడద, పాముల బెడద ఉందన్నారు. అధికారులు తక్షణమే స్పందించి గుంతలమయమైన రోడ్లపై మొరంతో చదును చేయాలని, తాగునీటి సౌకర్యం అందించాలని, వీధి దీపాలు, పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని కోరారు.

వనమహోత్సవంలో గీత కార్మికులు

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గీతా కార్మికులు సంఘం ఆధ్వర్యంలో లింగాపూర్ గ్రామ చెరువు కట్టపై వనమహోత్సవం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీత కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ.విట్టల్‌గౌడ్ మాట్లాడుతూ.. చెరువు కట్టపైన ఈత ఖర్జూర చెట్ల మొక్కలను నాటినట్టు తెలిపారు. టిఎఫ్టి గీత కార్మికులు చెరుకట్టలపైన ఈత, తాటి ఖర్జూర చెట్లను సుమారు 500 ఈత మొక్కలను పెట్టినట్టు తెలిపారు. ప్రభుత్వం వన పెంపకానికి గ్రామాలలో ఐదు ఎకరాల భూమిని సహకార సంఘాలకు 10 ఎకరాలు భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లింగాపూర్ టిఎఫ్‌టి కార్మికులు రాజాగౌడ్, గంగాధర్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర గీతా పనివారి సంఘం మండల కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు బి.వెంకగౌడ్, శ్రీధర్‌గౌడ్, బి.పండరిగౌడ్, బి.శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట, వీరన్నగుట్ట తండాలో ఉన్న మూడు అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి సందర్శించి చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రీ స్కూల్ కరికులం వర్క్‌బుక్స్‌పై వివరించారు. చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రం వద్ద ఆకుకూరలు, కాయగూరలు పండించాలని ఆమె సూచించారు. నూతనంగా అంగన్వాడీలో చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, శాంత, ఆయాలు, గర్భిణీలు పాల్గొన్నారు.